VISALAANDHRA VIJAYAWADA Phone No 276

4 పేజీలు ఒక అణా రిజిస్టరు నెం A 193

విశాలాంధ్ర

సంపుటి 5 ★ విజయవాడ సోమవారం ఆగస్టు 20, 1956 ★ సంచిక 127

700097

DEPT OF INFORMATION AND PUBLIC RELATIONS, HYDERABAD-DN
NEWS PAPER RECORD

ద్విభాషా రాష్ట్రానికి అసమ్మతిగా మునిసిపల్ కౌన్సిలర్ల రాజీనామాలు

అహమ్మదాబాద్, ఆగస్టు 19

బొంబాయి ద్విభాషారాష్ట్ర నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ నదియాడ్, ధోల్కా మునిసిపల్ కౌన్సిలర్ల రాజీనామా పెట్టడానికి నిర్ణయించారు.

దారవు మిల్లులో కార్మికుల సమ్మె

త్రిచూర్, ఆగస్టు 19

1956 వ సంవత్సరానికి బోనస్, ఇతర పని పరిస్థితులూ కోరుతూ ఇర్కిడి దగ్గరలోవున్న కోరాట్ లోని రామన్ దారవు మిల్లు పనివారు 1500 మంది బుధవారంనుంచీ సమ్మె ప్రారంభించారు. ఈ మిల్లులో విదేశీయుల ఆధీనంలో వున్నాయి.

అహ్మదాబాద్‌లో ప్రజానీకం స్వయంగా విధించుకొన్న ఆంక్ష

ప్రభుత్వ కర్ఫ్యూను రద్దుచేసినప్పటికీ నగర వీధులన్నీ శూన్యం: వ్యాపారమంతా బంద్

గుజరాత్ కాంగ్రెసుకమిటీ సమావేశంలో పాల్గొనడానికి దేశాయి, ధేబర్ ప్రభృతులరాక

అహ్మదాబాద్, ఆగస్టు 19

అహ్మదాబాద్‌లో నేడు గుజరాత్ కాంగ్రెసు కమిటీ సమావేశం సందర్భంలో అధికారులు కర్ఫ్యూను రద్దు చేశారు. కాని ప్రజానీకం మాత్రం పోలీసు దురంతాలకు, ప్రభుత్వ నిర్బంధానికి, నిరసన తెల్పడంకోసం తమంత తాముగానే కర్ఫ్యూ విధించుకొని నగరాన్ని శూన్యనగరం చేశారు. శ్రీ ధేబర్, మొరార్జీదేశాయి లాంటి నాయకులు వస్తున్న తరుణాన అహ్మదాబాద్‌లో ఎక్కడా నరసంచారం లేకుండా చేశారు.

బొంబాయి ద్విభాషా రాష్ట్రానికీ, అహమ్మదాబాద్ లోనూ, గుజరాత్‌లో ఇతరత్రానూ జరిగిన పోలీసుకాల్పులకూ అసమ్మతి తెలుపుతూ కర్ఫ్యూ ఆజ్ఞలు చేయడం నింద అహమ్మదాబాద్ పౌరసంఘం చేసిన విజ్ఞప్తి మన్నించి నగరంలో వ్యాపారం అంతా నిలిచిపోయింది.

బళ్ళు, రిక్షాలు, అన్నీ ఆగిపోయాయి. మునిసిపల్ బస్సులలో ఎక్కువమంది తేలికాంతిసేపు వీధులలో తిరిగి క్రమంగా డిపోలకు చేరుకొన్నాయి.

కాంగ్రెసు కార్యకర్తలు జరిపిన ద్విభాషారాష్ట్ర నిర్మూలనాన్ని ఆమోదించేటందుకై నేడు గుజరాత్ కాంగ్రెసుకమిటీ అహమ్మదాబాద్‌లో సమావేశం అవుతూంది. దానిని వ్యతిరేకిస్తూ పౌరసమితి "కర్ఫ్యూను స్వయంగా విధించుకోండి" అని హ్యాండ్ బిల్లులు పంచిపెట్టింది. ఈ పిలుపును నగరంలోని అనేక సంస్థలు బలపరుస్తూ ప్రకటించాయి.

ఈ రోజున మొరార్జీదేశాయి ప్రసంగించకున్నాడని, ఆ సమయంలో ప్రజలు రెచ్చిపడి ఏదన్నా జరగకుండేటందుకై ఈ కర్ఫ్యూను స్వయంగా విధించుకొంటున్నామని మహా గుజరాత్ విద్యార్థిసమితి నాయకులూ ప్రకటించారు.

నగరంలో ఇళ్ళున్నంటిమీదా నల్ల జెండా లెగురవేయడానికి అభిరుచిగల్గిన దుకాణాలు కూడా మూసేశారు.

ప్రజలను వీధులలోకి రావద్దని కోరుతూ కల్లబాణీలతో కలంబీట్లు వీధికొనలలో నిలబడి చెప్తున్నారు. పౌరసమితి ఇచ్చిన "కర్ఫ్యూ పెర్మిట్"తో ముఖ్యులు కారు, బహుశా మాత్రం అప్పుడప్పటి అక్కడక్కడ కనిపించాయి.

గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సమావేశం అయ్యే కాంగ్రెసు భవనం చుట్టూ పోలీసు బందోబస్తు విశేషంగా వుంది. ఆ భవనంలోకి వెళ్ళేటందుకు జిల్లా కలెక్టరు మెంబరూ, సంతకంతో అనుమతి పత్రాలు ఇచ్చారు.

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాపడియా మిల్లుల పరిస్థితులను గురించి వివరిస్తూ ఇలా అన్నారు.

"నగరంలో ముప్ఫయి మూడు మిల్లులు పనిచేస్తున్నాయి. 14 మిల్లులు తెరవబడుగాని పనివారులేక తరవాత మూసేశారు. తక్కిన మిల్లులలోకి పనివారు వచ్చినగాని యజమానులు పనిచరగనివ్వలేదు."

శ్రీ ధేబర్ "గల్లంతు"

బాజోట, ఆగస్టు, 19

ప్రధాని నిన్న కచ్ భూకంప ప్రాంతంలో పర్యటిస్తున్నప్పుడు స్టాపు

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ధేబర్ రైల్వేలమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి తొంతిసేపు కనిపించకుండా గల్లంతు అయారు.

ఏ ఏ ఏ యూ లూ నెహ్రూతో సమావేశం అవుతు వేడుకలేకపోయారు వారు ప్రధాని అక్కడక్కడ అని వారికోసం చూస్తూ వుండగా ఒక ఉద్యోగి శ్యాహుబాదీ (ఏమైపోయాడీ) అని ప్రశ్నించాడు. అప్పుడు ధేబర్ కహాంహై? (డేబెక్కడ?) అని నెహ్రూ అడిగారు. కొంతిసేపటికి శ్రీ ధేబర్ దొరికిన తర్వాత మళ్ళీ ఎక్కడ గల్లంతు కాకుండా వుండడం కోసం నెహ్రూ ఆయనచేతిని విడవకుండా పట్టుకున్నారు.

నిషేధాజ్ఞల తాత్కాలిక సడలింపు

అహమ్మదాబాద్, ఆగస్టు 18

ఆగస్టు 19వ తేదీనాడు 144 సెక్షన్ నిషేధాజ్ఞలను ఉపసంహరిస్తూ అహమ్మదాబాద్ జిల్లా అడిషనల్ మేజస్ట్రేట్ నేడు ప్రకటించారు. ఆరోజున ముఖ్యమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి యిక్కడ ఒక బహిరంగ సభలో మాట్లాడ నున్నారు. 19 వ తేదీన జరగనున్న గుజరాత్ కాంగ్రెసు కమిటీ సమావేశానికి హాజరయ్యే నిమిత్తం శ్రీ మొరార్జీ దేశాయి ఇక్కడకు రానున్నారు.

బహిరంగసభ సంబంధంలో ఎట్టి పోలీసు బందోబస్తు చేయకపోవడం శ్రీ మొరార్జీ దేశాయి తెలియ దేశారట. అందుచేత అక్కడ పోలీసు కాపలాను తీసివేస్తున్నారు. పది అడుగుల ఎత్తున లాల్ దర్వాజా సభాస్థలంలో వేదిక నిర్మిస్తున్నారు.

బహిరంగసభకు రాకలసిందని ద్విభాషారాష్ట్రం గురించి కాంగ్రెసు నాయకులు ఏమిచెబుతారో వినవలసిందని ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ రాష్ట్ర కాంగ్రెసు నియమించిన శాంతిసమితి కరపత్రం ప్రకటించింది.

అహ్మదాబాదుకు శ్రీ మురార్జీ రాక

అహ్మదాబాదు, ఆగస్టు 19

బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ మొరార్జీదేశాయి గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సమావేశంలో పాల్గొనడంకోసం నేటి ఉదయం బొంబాయినుంచి ఇక్కడకు రైలులో వచ్చారు.

గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శాకర్‌భాయిదేశాయి, ఇతర కాంగ్రెసు నాయకులు, అధికారులు ఆయనకు స్వాగతం ఇచ్చారు.

ముఖ్యమంత్రి వెళ్ళే మార్గానికిరు వైపులా పాయింటుపోలీసులు కాపలా కాచారు. ద్విభాషారాష్ట్ర ప్రయోజనాలను వివరిస్తూ ఆయన నేటి సాయంత్రం ఒక బహిరంగసభలో ప్రసంగిస్తారు.

శ్రీ మొరార్జీవద్దకు రాయబారాలు

శ్రీ మొరార్జీ దేశాయివద్దకు మహిళలూ విద్యార్థులూ రాయబారం వెళ్లారు. ముఖ్యమంత్రి వారితో నగర పరిస్థితిని చర్చించారు.

గుజరాత్ కాంగ్రెసు కమిటీ సమావేశంలో పాల్గొనడం కోసం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ధేబర్ బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి కోరికలాగ్ ధేబర్ రాజకోటనుంచి విమానంలో వచ్చారు.

నగరంలో పరిస్థితి ప్రశాంతంగానే వుందనీ, 86 మిల్లులు మెంబర్‌షిప్ పని చేస్తున్నాయనీ ప్రభుత్వం ఒక ప్రకటనచేసింది.

అహమ్మదాబాదుకు శ్రీ ఎల్లారెడ్డి, కానేటి మోహనరావుల పయనం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

పార్లమెంటు కమ్యూనిస్టు సభ్యులు శ్రీ బద్దం ఎల్లారెడ్డి, శ్రీ కానేటి మోహనరావుగార్లు అహమ్మదాబాద్ పరిస్థితులను స్వయంగా పరిశీలించడానికి బొంబాయి నేటిరాత్రి ఇక్కడనుండి బయలుదేరి వెడుతున్నారు.

పోలీసు సైన్యాలు 50 వేలు తగ్గింపు

వార్సా, ఆగస్టు 18

పోలెండ్ తన సైన్యాలలో 50 వేలను తగ్గించి కొంటున్నట్లు నేడు ప్రకటించింది.

గత సంవత్సరం సెప్టెంబర్‌లో పోలెండ్ 47 వేల మందిని తగ్గించి కొన్నదనీ, నిరాయుధీకరణకు తోడ్పడాలన్న పోలెండ్ ప్రజల మనోభీష్టానికి అనుగుణంగా ఇప్పుడు మరో 50 వేల మందిని తగ్గించుకొంటున్నట్లూ ఆ ప్రకటన తెలుపుతూంది.

రెండుకోట్ల 70 లక్షల జనాభాగల చిన్న దేశపు సైన్యాలలో 97 వేలమంది తగ్గింపు సాధారణం గాదని భావించబడుతూంది.

అహమ్మదాబాద్ కాల్పుల్లో 'డమ్‌డమ్' తుపాకి గుళ్లు?

బొంబాయి, ఆగస్టు 18

అహమ్మదాబాద్‌లో పర్యటించి వచ్చిన ప్రసోషల్ పార్టీ నాయకుడు శ్రీ హెచ్ వి కామత్ పత్రికావిలేఖరులకు తెలుపుతూ తల చీల్చివేయబడిన ఒక వ్యక్తి ఫొటోను చూపి పోలీసులు 'డమ్‌డమ్' గుళ్ళు (నిషేధించబడిన) ఉపయోగించినట్లు అనుమానిస్తున్నారేమో అన్నాడు.

నెహ్రూ ప్రయాణం చేసే జీప్‌కారుకు ప్రమాదం

ప్రధానికి స్వల్పమైన గాయాలు

భూజ్, ఆగస్టు 18

ప్రధాని నెహ్రూ ప్రయాణం చేస్తున్న జీప్‌కారు అంజర్ పట్టణ సమీపంలో నేడు ప్రమాదానికి గురియైంది. ప్రధాని నెహ్రూ కుడి మోకాలుపైన, కుడిచేతిపైన, కుడి భుజంపైన స్వల్పమైన గాయాలు తగిలాయి.

ఇటీవల కచ్‌లో భూకంపం పాలైన ప్రాంతంలో పర్యటించే నిమిత్తం ప్రధాని నెహ్రూ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్‌తోపాటు నేటి మధ్యాహ్నం విమానంలో ఇక్కడకు అరుదెంచారు.

స్థానిక జాక్టరాకు కొంటకే మనలో చిన్న భూకంపం ఎదురైంది" ప్రధాని గాయాలకు కట్టుకట్టారు. ప్రధానితోపాటు ఆ జీపులోనే రైల్వేలమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, కచ్ చీఫ్ కమిషనర్ శ్రీ మస్తీ, సెక్యూరిటీ ఆఫీసరు కూర్చుని వున్నారు. జీపును శ్రీ మస్తీ నడుపుతున్నారు. ఆయనకూ, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రికీ గాయాలేమీతగలలేదు. సెక్యూరిటీ ఆఫీసరుకు మాత్రం కొన్ని దెబ్బలు తగిలాయి.

ప్రమాదం జరుగగానే ప్రధాని తేలిగా మూలుగుతూ ఒక కిరసనాయిలు డబ్బా తెమ్మనగా ఆ డబ్బా తెచ్చి ఇచ్చారు. "భూకంపానికి గురైన ప్రాంతాలకు మూడ్డానికివస్తే ఇక్కడ ఆ తర్వాత మరో జీపులో ఎక్కి ప్రయాణాన్ని కొనసాగించారు.

ఇటీవల తన్నాలతల్లు ఆ రోడ్డు అంతా కొట్టుకొనిపోయి ఎత్తు పల్లాలుగా తయారయింది. జీపు ఒకచోట లోతుగావున్న గుడిలోపడి పక్కకు ఒరిగిపోయి నది కానితల్ల లోనున్న పారంతా కింద పడ్డారు. ఆ పడ్డంలో ప్రధానికి చిన్న చిన్న దెబ్బలు తగిలాయి.

ఆ జీపును వెంటనే తీసివేసిన తర్వాత నెహ్రూ ప్రభృతులు తమ ప్రయాణాన్ని కొనసాగించారు.

మధ్యప్రదేశ్‌లో అన్ని స్థానాలకు రాజ్యపరిపత్తు పోటీ

కేరా, ఆగస్టు 19

నూతన మధ్యప్రదేశ్ శాసనసభకు జరిపే ఎన్నికలలో అన్ని స్థానాలకూ పోటీచేయాలని రాష్ట్రపరిషత్తు వారు నిర్ణయించారు.

వింధ్యప్రదేశ్, మధ్యభారత్, భోపాల్, మధ్యభారత్ రాష్ట్రపరిషత్తులు సంయుక్త సమావేశం జరిపి ఈ నిర్ణయానికి వచ్చాయి.

శ్రీ సుందరయ్య ఆరోగ్యం క్రమంగా అభివృద్ధి

మద్రాసు, ఆగస్టు 18

కమ్యూనిస్టు నాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు శస్త్రచికిత్స జరిగిన తర్వాత చాల నీరసంగా ఉన్నప్పటికీ క్రమంగా కోలుకొంటున్నారు. ఇంకా రెండు, మూడు వారాలపాటు మద్రాసు జనరల్ ఆస్పత్రిలోనే ఉంటారు. (పి పి)

దక్షిణ వియత్నాం నుంచి వాణిజ్య ప్రతినిధులు

న్యూఢిల్లీ, ఆగస్టు 18

దక్షిణ వియత్నాం రాష్ట్రపతి న్గో దిన్ డియమ్ సోదరుడు న్గో దిన్ న్హూ నాయకత్వాన వాణిజ్య ప్రతినిధివర్గం ఒకటి నేడు ఢిల్లీ వచ్చింది. వీరు రెండు వారాలపాటు మనదేశంలో పర్యటిస్తారు.

ఈ ప్రతినిధివర్గం ఢిల్లీలో వున్న రెండు రోజుల్లో ప్రధానినీ, వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రినీ వ్యాపార మంత్రినీ కలుసుకొంటారు. వాణిజ్య సంస్థ ప్రతినిధుల్ని కూడా కలుసుకొంటారు. తర్వాత బొంబాయి, కలకత్తా, మద్రాసు, కొచిన్‌లకు వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వాల మంత్రుల్ని, ముఖ్యులను కలుసుకొంటారు.

సూయజ్‌పై రష్యా సూచనలకు బ్రిటన్ తిరస్కృతి

తమ పథకాన్నే ఆమోదింపజేసేందుకు పశ్చిమరాజ్యాల మొండిపట్టు

లండన్, ఆగస్టు 18

సూయజ్ సమస్యాపరిష్కారానికి మరింత విస్తృత ప్రాతిపదికపైన మరొక సమావేశాన్ని ఏర్పాటుచేయాలని సోవియట్ విదేశాంగమంత్రి షెపిలోవ్ చేసిన సూచనను బ్రిటిషు విదేశాంగమంత్రి సెల్విన్ లాయిడ్ నేడు తిరస్కరించారు. సూయజ్ సమావేశంలో పాల్గొంటున్న దేశాలలో ఎక్కువదేశాలు డల్లెస్ పథకాన్ని బలపర్చటంతో పశ్చిమ రాజ్యాల మొండిపట్టుదల మరింత ఎక్కువైన సూచనలు నేడు కానవస్తున్నాయని పి టి ఐ విలేఖరి వ్రాస్తున్నాడు.

బ్రిటిషువిదేశాంగమంత్రి సూయజ్ సమావేశంలో నేడు ప్రసంగిస్తూ షెపిలోవ్ ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను తిరస్కరించారు. ఆయన యిలా అన్నారు.

"షెపిలోవ్ సూచనలు ఏకుంఠ మందివిలాసని పనికట్టుగా మరచి వేసుకొంటున్నాను. ఆ పద్ధతిలో మనం త్వరగా ముందుకు పోలేము. ఈ సంక్షోభాన్ని తక్షణం పరిష్కరించవలసిన అవసరం వుంది. షెపిలోవ్ సూచించిన పద్ధతి కాలయాపన మాత్రమే ఉపయోగిస్తుంది."

సూయజ్ కాలువ అభివృద్ధికు సంబంధించిన సూత్రాలను కూడా పరిశీలించి, త్వరగా వాటిని ఈజిప్ట్ ప్రభుత్వానికి పంపించాలని సెల్విన్ లాయిడ్ అన్నారు.

సాధ్యమైనంత త్వరగా చేయవలసిన పనులు రెండున్నాయన్నారు. తాను సూచించినట్టు సూత్రాలను రూపొందించటం ఒకటి, వాటిని సాధ్యమైనంత త్వరగా ఈజిప్ట్ ప్రభుత్వానికి తెలియపర్చటం రెండవదని ఆయన అన్నారు.

అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్ ప్రతిపాదించిన పథకాన్ని అందరూ తక్షణం ఆమోదించాలని బ్రిటిషు విదేశాంగమంత్రి విజ్ఞప్తి చేశారు.

సూయజ్ సమస్య పరిష్కారానికి అత్యవసరమయిన విషయాలు మూడున్నాయని లాయిడ్ అన్నారు. మొదటి సూయజ్ కంపెనీ వాటాదారుల న్యాయమైన హక్కుల పరిరక్షణం చెల్లించడం ఒకటి. రెండవది - సూయజ్ కాలువ విషయమై శాశ్వతమైన ఏర్పాటు ఏ జరిగినా అది ఆ కాలువ నిర్వహణకు అవసరమైన సాంకేతిక నైపుణ్యంగలవారి సాయాన్ని మూడవదిగా పొందాలి. మూడవది - సూయజ్ కాలువకు రాజకీయాలతో ఏలాంటి సంబంధమూ వుండకూడదు.

"ఏదో ఒక దేశపు ప్రభుత్వ, తన రాజకీయాల నమూనాలను ఆ కాలువ వ్యవహారాలను నిర్వహించడ మూనుంటే, పరిస్థితి ఎంతదూరం పోతుందో చెప్పడం సాధ్యంకాదు" అని లాయిడ్ వివరించారు.

ఈజిప్ట్ సూయజ్ కాలువను జాతీయంచేసిన తరువాత, అక్కడ పనిపాడుచేయాలనే దృష్టితో, బ్రిటిష్ ఫ్రెంచి ఉద్యోగులను పనిలోంచి తీసివేసి తమ ప్రేరేపించిన్లా

(మిగతా 4 వ పేజీలో)

పశ్చిమరాజ్యాల సూచనను ఈజిప్ట్ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదు

అధ్యక్షులు నాజర్ స్పష్టీకరణ

కైరో, ఆగస్టు 18

లండను సమావేశంలో డల్లెస్ ప్రతిపాదించిన రూపంలో సూయజ్ కాలువపై అంతర్జాతీయ ఆధిపత్యానికి ఈజిప్ట్ ఎట్టిపరిస్థితులలోనూ అంగీకరించదు అని కర్నల్ నాజర్ నేడు ఖచ్చితంగా తెలిపారు.

అరబ్బు జాతీయ సంస్థ జనరల్ మేళా జరుపు టాక్ విలేకరితో ఇంటర్వ్యూలో ఆయన తమ విషయాన్ని ప్రకటించారు.

నాజర్ ఇంకా ఇలా అన్నారు

"ఆ ప్రతిపాదనను అంగీకరించడం అంటే ఈజిప్ట్ పూర్వధామాధికారాలనూ, ఆత్మగౌరవాన్నీ భగ్నం చేసుకోవడమే అవుతుంది. అటువంటిదానిని గురించి ఆలోచించనయినా ఆలోచించను.

"కాలువలో నావికాయాన స్వేచ్ఛను భద్రత కాలువను జాతీయం చేయడం కల్లు మాదు. ఇదివరకు ఈ స్వేచ్ఛను విదేశాల హామీ ఏదయినా ఉంటే అంటే, అది బ్రిటిష్ సేనలు ఈజిప్ట్‌లో తిష్టవేసుకు కూర్చున్న కాలంలోనే వుండేది. ఆ సేనలు ఈజిప్ట్‌నుండి వైదొలగినప్పుడు ఈ భద్రత సమస్య తిరిగి రేగ చూపించేగాని, కాలువను జాతీయం చేసినప్పుడు కాదు.

"అయితే, నిజానికి ఈ భద్రతకు బాధ్యత వహించినది మొదటినుండీ కూడ ఈజిప్టే - బ్రిటిష్ సేనలు కాదు. బ్రిటిష్ సేనలు లేక్కడ ఉన్నప్పుడు కూడా ఈజిప్ట్ ప్రభుత్వం ఇజ్రాయిల్ నౌకలు సూయజ్ కాలువను ఉపయోగించకుండా చేసింది."

సూయజ్ కాలువ వ్యవహారాల నిర్వహణలోనూ, ముందు ముందు కాలువను అభివృద్ధిచేయడం గురించీ ఈజిప్ట్ అధికార పంక్తుకు పలహాలు యిస్తూ వుంటేందుకు, తమ తరహా రాజ్యాల ప్రతినిధులతో ఒక 'సమాలోచన పథకాన్ని' ఏర్పరిచేందుకు అంగీకరిస్తారా అని టాక్ విలేకరి ప్రశ్నించారు.

"దానినిగురించి ఆలోచించవచ్చు" అని నాజర్ జవాబు చెప్పారు.

సూయజ్ సమస్య పట్ల రష్యా దృక్పథం

కగనోవిచ్ వివరణ

మాస్కో, ఆగస్టు 17

ఈజిప్ట్ కమ్యూనిస్టు వ్యతిరేక వేషంగా మారిపోతే సూయజ్ కాలువ పరిస్థితి ఏమవుతుంది అనే దృష్టితో సోవియట్ ప్రభుత్వం ఇప్పటి సమస్యను గురించి ఆలోచించడంలేదని సోవియట్ ఉపప్రధాని లాజార్ కగనోవిచ్ ఈ రోజ ఒక పత్రికా రాజ్యాల విలేఖరి ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు.

ఆయన ఇలా జవాబు చెప్పారు

"సిద్ధాంతాల దృష్టితో మేమీ సమస్యను గురించి ఆలోచించడం లేదు. ఒకవేళ కమ్యూనిస్టు వేషమూ, కాదా అనే విషయం మాకు అనవసరం. అన్ని దేశాల స్వాతంత్ర్యం, సార్వభౌమాధికారాల పరిరక్షణలోనే మాకు ప్రధాన సూత్రం."

సూయజ్ కాలువలో నావికాయాన స్వేచ్ఛ విషయమై బ్రిటన్, ఫ్రాన్సుల ఆందోళన సోవియట్ ప్రభుత్వం అర్థం చేసుకున్నదని అన్నారు.

"నావికాయాన స్వేచ్ఛ ముఖ్యమయినదే. దానికి హామీలు ఉండాలి. కాని అన్నిటికన్నా ప్రధానమైన విషయం జాతీయ స్వాతంత్ర్యం" అనిఅన్నారు.

నావికాయాన స్వేచ్ఛకు హామీ అంతర్జాతీయ ప్రాతిపదికపై ఉండాలా అన్న ప్రశ్నకు "లండను సమావేశ పనిని ఇక్కడ చర్చిస్తాము" అని జవాబిచ్చారు.

ఈజిప్టుకు పూర్తి మద్దతు

జోర్డాన్ మంత్రివర్గ తీర్మానం

అమ్మాన్, ఆగస్టు 18

సూయజ్ కాలువ విషయంలో ఈజిప్టుకు పూర్తిగా బలపరుస్తూ అరబ్బులీగ్ సమావేశం గత వారం చేసిన తీర్మానాలను జోర్డాన్ మంత్రివర్గం నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది. జోర్డాన్ జాతీయ రక్షణ దళాన్ని బలపర్చేందుకు ఎనిమిది లక్షల తీనార్లను (సుమారు ఎనిమిది లక్షలపౌనులు) మంజూరుచేస్తూ జోర్డాన్ మంత్రివర్గం నిర్ణయించింది.

ఆంధ్రకార్యాలయాలన్నీ హైద్రాబాద్‌కే తరలింపు

ఆంధ్ర - హైద్రాబాద్ మంత్రుల సమావేశంలో సుముఖభావం

హైదరాబాదు, ఆగస్టు 18

ఆంధ్ర ప్రభుత్వ కార్యాలయాలన్నింటిని వెనువెంటనే మూసి రాజధాని హైద్రాబాదుకు తరలించాలని నేడిక్కడ ప్రారంభమైన ఆంధ్ర - హైదరాబాదు మంత్రుల సమావేశంలో అభిప్రాయం పడేటట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతం ఆంధ్ర ప్రభుత్వ కార్యాలయాలు ఎక్కువ భాగం మద్రాసు నగరంలో ఉన్నాయి. మద్రాసులోని కార్యాలయాలు, కర్నూలులోని సచివాలయం, గుంటూరులోని హైకోర్టు హైద్రాబాదుకు తరలివస్తుంది. మద్రాసు ఎనిమిది లక్షల తీనార్లను (సుమారు ఎనిమిది లక్షలపౌనులు) మంజూరుచేస్తూ మంత్రివర్గం నిర్ణయించింది.

ఈ ఏర్పాటు పనుల్లో పాటు, ఉభయ రాష్ట్రాల ఏకీకరణ సమస్యల గురించి కేంద్ర పనులోచిస్తారు.

ఆంధ్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సి బి రావు, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డి, ప్రత్యేక కార్యదర్శి శ్రీ కె ప్రసాదరావు, హైద్రాబాద్ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు, రెవెన్యూ మంత్రి శ్రీ కె వి రంగారెడ్డి, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ పి వి ఆర్ రావు, ప్రత్యేకోద్యోగి శ్రీ వి కేశవరావు పాల్గొన్నారు.

ఈ ఏర్పాటు పనుల్లో పాటు, ఉభయ రాష్ట్రాల ఏకీకరణ సమస్యల గురించి కేంద్ర పనులోచిస్తారు.

ఆంధ్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సి బి రావు, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డి, ప్రత్యేక కార్యదర్శి శ్రీ కె ప్రసాదరావు, హైద్రాబాద్ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు, రెవెన్యూ మంత్రి శ్రీ కె వి రంగారెడ్డి, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ పి వి ఆర్ రావు, ప్రత్యేకోద్యోగి శ్రీ వి కేశవరావు పాల్గొన్నారు.

1956 ఆగస్టు 20 సోమవారం
దుర్ముఖినామ సంవత్సర
శ్రావణ శుద్ధ
చతుర్దశి సా. 4-1
శ్రవణం సా. 7-22

విశాలాంధ్ర

సోమవారం 20-8-56

గుజరాత్ ప్రజావాంఛ

మహారాష్ట్ర-గుజరాతీ ద్విభాషారాష్ట్ర నిర్ణయం, ప్రత్యేక గుజరాత్ రాష్ట్రం ఏర్పడుతుందని గంపెడాశతో ఎదురుచూస్తున్న గుజరాతీ ప్రజలపై ఆశనిపాతంవలె పడ్డది తమ చిరకాల వాంఛితమైన ప్రత్యేకరాష్ట్రం ఆఖరుక్షణంలో నిరాకరించబడినందున గాను, గుజరాతీప్రజలందరు ఒక్కుమ్మడిగా తమ తీవ్ర నిరసనను తెలియజేశారు

గుజరాత్ రాష్ట్రంలోని అన్ని నగరాలలోను, విద్యార్థులు, పౌరులు, వర్తకులు, న్యాయవాదులు, మహిళలు, వివిధవర్గాల ప్రజలు తమ తీర్పు అసంతృప్తిని తెలియజేస్తూ ప్రదర్శనలు, బహిరంగ సభలు వారంరోజులుగా జరుపుతున్నారు. అసమ్మతి ప్రదర్శనాలను, ఆందోళనను అరికట్టేందుకు ప్రభుత్వం గుజరాత్ ప్రజలపై దాదాపు నిర్బంధ విధానాన్ని ప్రయోగించింది పోలీసు కాల్పుల ఫలితంగా నుమారు 20 మంది గుజరాతీలు తమ ప్రాణాలను కోల్పోయారు మందలాది ప్రజలు గాయపడ్డారు గుజరాత్‌లోని ప్రధాన నగరాలన్నింటిలోను నేటివరకు కర్ఫ్యూ అమలులో వుంది. ప్రభుత్వం యొక్క ఈ నిర్బంధ విధానాన్ని నిరసించిన ప్రతిపక్షనాయకులైన శ్రీ ఎ.కె. గోపాలన్, హెచ్.వి. కామత్ గారలను పోలీసులు నిర్బంధించారు.

ఇంత జరిగినా తమ నిర్ణయాన్ని పునర్విచారణ చేసుకొనవలెనన్న ఆలోచన సైతం కేంద్ర ప్రభుత్వానికి రాకపోవటం ఆశ్చర్యకరం.

లోక్‌సభలో రాష్ట్రాల పునర్విభజన బిల్లు ఆమోదించబడ్డది ప్రస్తుతం రాజ్యసభలో బిల్లుపై చర్చ జరుగుతున్నది. కాంగ్రెసు సభ్యురాలైన శ్రీమతి లీలావతిమున్షీ రాజ్యసభలో ప్రసంగిస్తూ ద్విభాషారాష్ట్ర నిర్ణయం గుజరాతీ ప్రజలకు వ్యతిరేకంగా ఉన్నదని స్పష్టం చేశారు. ప్రభుత్వం తాము చేసిన పొరపాటు నిర్ణయాన్ని సవరించుకోటానికి ఆఖరు అవకాశం ఇంకా ఉంది

భాషారాష్ట్ర నిర్మాణం, జాతీయోద్యమంలో ఒక అంతర్భాగంగా అభివృద్ధి చెందిన న్యాయమైన ప్రజావాంఛ కొన్నివర్గాల ప్రయోజనాలకు లోగి, సమాజమైన గుజరాతీ ప్రజల రాష్ట్రవాంఛను కేంద్ర ప్రభుత్వం తృణీకరించిన ఫలితంగానే, ఈనాడు గుజరాత్ అంతటా అసంతృప్తి జ్వాలలు వ్యాపించాయి.

ఇప్పటికీ మించిపోయింది లేదు. కేంద్రప్రభుత్వం తమ పాత నిర్ణయానికే మొండిగా అంటిపెట్టుకోక, గుజరాత్ ప్రజల జాతీయ వాంఛను సఫలం చేయాలి ప్రత్యేక గుజరాత్ రాష్ట్రం ఏర్పడటం తప్పదు. కాకపోతే ఈ ఆలస్యం వల్ల ఎంత నష్టం జరుగుతుందో ఊహించలేం.

ఆహార ధాన్యాల ధరల పెరుగుదల

లోటు బడ్జెటే కారణం కాదని శ్రీ గుహా సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 17

ఈమధ్య ఆహార పదార్థాలూ, బట్టలూ, ఇతర వాడకం వస్తువుల ధరలు పెరగడానికి లోటుబడ్జెటు కారణం అయివుండక పోవచ్చునని నేడు లోక్‌సభలో వాణిజ్య, పరిశ్రమల వ్యవహారాల మంత్రి శ్రీఅనుపమ్ చంద్రగుహ అన్నారు

శ్రీ సాధనగుప్త ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ ఈ పెరుగుదలకు ప్రధాన కారణాలుగా కొన్నింటిని పేర్కొన్నారు. దేశంలో అభివృద్ధి కార్యక్రమాలమీద ఖర్చు హెచ్చు కావడం పట్టాదారుల వ్యాపారంకూడా ఆహార పదార్థాల పెరుగుదలకు కొంత వరకు కారణమే నన్నారు

నిరుడు తగ్గిన ధరలు మరళ పర్దు కోరడంవలనకూడా హెచ్చినట్లు కనబడుతూందవచ్చునని అన్నారు

లోటుబడ్జెటు కారణంగా ద్రవ్యోల్బణం ఏర్పడి ధరలు పెరిగాయని ఆహార, వ్యవసాయమంత్రి రెండు రోజులక్రితం చెప్పినమాటల కిది విరుద్ధంకాదా యని శ్రీ ఎల్. ఎస్. మిశ్రా ప్రశ్నించారు

దేశంలో అభివృద్ధి కార్యక్రమాల ఖర్చు కూడా ధరల పెరుగుదలకు కొంతవరకు కారణమని తాను చెప్పినట్లుండు అ ఖర్చుకోసం చేసిన లోటు బడ్జెటు పద్ధతులుకూడా కారణంగా పేర్కొన్నట్లేనన్నారు కాని, ఈఏడాది లోటుబడ్జెటు నిరుదుకున్న తక్కువ గానే వున్నదన్న సంగతి మరవరాదన్నారు నిరుడు మొదటి నాలుగు నెలల్లో లోటుబడ్జెటు 131 కోట్లు అయితే ఈ ఏడాది మొదటి నాలుగు నెలల్లో బడ్జెటు నిలవ 10 కోట్లు వున్నదనేవి గమనించాలన్నారు

గంగానది వరదలు

వేల ఎకరాల్లో పంటలముంపు

పాట్నా, ఆగస్టు 18

బీహార్ గజెటియర్‌లో గంగానది వరదనీరు సోనేపది వరదలో కలవడంవల్ల 70 గ్రామాలను వరదనీరు ముంచెత్తింది ఆ ప్రాంతాలలో పశువులనికొచ్చిన మొక్కజొన్నపైరు ఈ వరదనీటిలోమునిగిపోయింది పంటలో కొద్దిభాగంకూడా మిగలదని రైతులు భయపడుతున్నారు. వరదలమీద కాళ్ళి ఆ పైరుకే తెచ్చి పశువులకు వాడుతున్నారు అధికారులు ఆ ప్రాంతాలలో పర్యటించి పశువులకోసం ఆహార సరఫరాకు ఏం చేయాలో అని ఆలోచిస్తున్నారు.

కాశీ జిల్లాలో

గంగా యమునా నదుల వరదల ఉధృతి కొంచెం తగ్గింది. కాని ఒక్క కాశీజిల్లాలో 40 వేల ఎకరాల పంట మునిగిపోయింది. అందులో వేల ఇళ్ళు దెబ్బతిన్నాయి.

రావీనది వరదలు

రావీనదిలో వరదలు ఉధృతంగా వస్తున్నాయి. పాకిస్తాన్‌లోని పెషావరుకు రైళ్ళ రాకపోకలు స్తంభించాయి ముజఫ్ఫరాబాద్‌లో కొండవాగులు పొంగడంవల్ల చాలామంది మరణించారని వార్తలు వస్తున్నాయి

శ్రీ కృష్ణదాదాకే ఒకే స్థానం కాంగ్రెసు శాసనసభాపక్షికి శాయకుడు గానూ, మంత్రులను ఏకగ్రీవంగా ఎన్నుకోవటానికి సర్వాధికారాలు కాంగ్రెసు సభ్యులు ఒక సమావేశానికి నోటీసు పంపారు.

రాష్ట్రాన్ని ఏర్పరచాలి:

అట్టి విజ్ఞప్తులపింపి కేంద్ర ప్రభుత్వం తన పాత నిర్ణయాన్నే అమలు జరుప బూనుకున్నట్లయితే, గుజరాతీ ప్రజల అసంతృప్తి పెరుగుతుంది. తమ న్యాయమైన కోర్కె సాధించబడేవరకు గుజరాతీ ప్రజలు ఆందోళన చేస్తూనే ఉంటారు ఏనాటికైనా మహాగుజరాత్ ఏర్పడి తీరుతుంది. సకాలంలో గుజరాతీప్రజల న్యాయమైన వాంఛను కేంద్రప్రభుత్వం గుర్తిస్తుందా? లేక ద్విభాషారాష్ట్రంలో మహారాష్ట్ర-గుజరాతీ ప్రజలమధ్య కీచులాటలు పెచ్చుపెరిగి, ద్విభాషారాష్ట్ర పరిపాలన ఆచరణలో అసాధ్యమయ్యేటంతవరకు వేచివుంటుందా? అనేదే నేటి ప్రశ్న.

ఆంధ్రసరిహద్దుసమస్యపై మద్రాస్ శాసనసభలోచర్చ

రాష్ట్రాల పునర్విభజన సూత్రాలకూ దానికి సంబంధంలేదని శ్రీ సుబ్రహ్మణ్యంప్రకటన

మద్రాసు, ఆగస్టు 18

ఆంధ్ర మద్రాసు సరిహద్దు సమస్యను రాష్ట్రాల పునర్విభజన సమస్యలో అంతర్భాగంగాకాక విశేషసమస్యగా పరిగణించాలని జాన్ ఇంతకుముందే ఇచ్చిన హామీల ప్రకారం ఇప్పటికే గైకొన్న చర్యలప్రకారం పరిష్కరించాలని మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు మద్రాసు శాసనసభలో ప్రకటించారు.

లోగడ ఆ సమస్యను ఎక్కడకానికి భారత ప్రభుత్వం ఏకోనూత్రాలను నిర్ణయిస్తుందని ఉభయ ప్రభుత్వాలూ ఏనాడూ ఎదురుచూడలేదన్నారు.

అఖిలభారత ప్రాతిపదికపై ఈ సరిహద్దు తగాదాలను పరిష్కరించుకోవాలని ఆంధ్ర ప్రభుత్వం చేపట్టిన ఈ సూత్ర విధానం వారంరోజుల క్రిందట ఒప్పుకొన్నవారే నన్నిచేసి తిరస్కరించడమే కాగలదన్నారు. సరిహద్దు తగాదాల పరిష్కారానికి విశ్వవ్యాప్త సూత్రాలకోసం నేడు ఎదురుచూసేటట్లయితే అది ఇంకో పదేపదేళ్లకు కూడా సాధ్యంకాకపోవచ్చునన్నారు ఆంధ్రప్రభుత్వ వైఖరి ఇదే అయితే పరిష్కారం తడరడం అసంభవం అనీ, ఇదొక మానని పుండుగా చిరకాలం మనలను బాధిస్తూనే వుంటుందనీ ఆయన అన్నారు ఇరుగు పొరుగు రాష్ట్రాల సత్సంబంధాలకు ఇదే మాత్రమూ మంచిది కాదన్నారు.

ఆంధ్ర ప్రభుత్వం ఉభయాంగీకారంతో కాకుండా న్యాయబాధ్యతలలో ఈ వైఖరిని అవలంబించినప్పుడు అందుకు నిరసనతెల్పే అధికారం ఈ సభవారికి పూర్తిగా వుందన్నారు.

అందుకని ఈ సమస్యను ప్రత్యేక దృష్టితోచూసి సమగ్ర పరిష్కారానికి అంగీకరించవలసినదని ఆయన ఆంధ్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

అంతకుముందు చర్చలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. రామమూర్తి స్వతంత్ర సభ్యులు శ్రీ విశాలాక్షం, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కల్యాణ సుందరం మున్నగువారు పాల్గొన్నారు. సరిహద్దు తగాదా విషయంలో ఆంధ్ర ప్రభుత్వం అవలంబించిన వైఖరికి వారు విచారాన్ని వెలిబుచ్చారు.

మద్రాసులో తమిళం రాజభాషగా చేస్తున్నందుకు రాష్ట్రపతి హర్షం

దక్షిణభారత హిందీ ప్రచారసభలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ స్నాతకోపన్యాసం

మద్రాసు, ఆగస్టు 18

తమిళాన్ని రాజభాషగాచేసేందుకు మద్రాసు ప్రభుత్వం చేసిన నిర్ణయం సరియైనదేనని, రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ దక్షిణభారత హిందీ ప్రచారసభ స్నాతకోత్సవంలో నేడు ప్రసంగిస్తూ అన్నారు.

ఇక ప్రాంతీయ భాషల పోటీగా వుండే భాష ఏదైనా ఉన్నదంటే అది ఇంగ్లీషు ఒక్కటేనని, దాన్ని క్రమక్రమంగా తొలగించవలసి వున్నదని ఆయన అన్నారు

యావద్భారత వ్యవహారాలలోనూ, కేంద్ర ప్రభుత్వ వ్యవహారాలలోనూ మాత్రమే ఇంగ్లీషుస్థానే హిందీ వుండాలని రాజ్యాంగం పేర్కొన్నదన్నారు

ప్రాంతీయ భాషల అభివృద్ధికి తగిన యంత్రాంగాన్ని కేంద్రం చూపుతుందని, హిందీయేతర ప్రాంతాల వారికి ఏవిధమైన ఇబ్బందీ కలగకుండా చూస్తుందని ఆయన చెప్పారు

మద్రాసు ప్రభుత్వం తమిళాన్ని రాజభాష చేయాలని సూచించినందుకు ఆయన హర్షం వెలిబుచ్చారు ఇతర రాష్ట్రాలలోకూడా ప్రాంతీయ భాషలు ఇలాగే ఇంగ్లీషుస్థానాన్ని ఆక్రమించగలవని ఆయన ఆశాభావాన్ని వెలిబుచ్చారు

హిందీ మాతృభాషగాగల రాష్ట్రాలలో మరొక ప్రాంతీయ భాషను ముఖ్యంగా దక్షిణాది భాషను నేర్పడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. దీనివల్ల జాతీయ ఐక్యత పెంపొందగలదన్నారు ఇక ఇంగ్లీషుకు అంతర్జాతీయప్రాధాన్యతవచ్చినదనీ, దాన్ని వ్యవహార భాష చేసుకోవాలని కోరారు వెంకటేశ్వరుడు తమిళ ప్రచారకులు పనిచేస్తున్నారన్నారు నేటి స్నాతకోత్సవంలో సుమారు 3 వందలమంది ప్రవీణ, విశారదపట్టాలను పొందారు

అణ్వాయుధ వ్యతిరేక మహాసభ

టోకియో, ఆగస్టు 17

అణు, హైడ్రోజన్ బాంబుల నిషేధం కోరుతూ జపాన్ (జపాన్)లో జరిగిన ప్రపంచ ప్రతినిధుల రెండో మహాసభ అణు ఆయుధ పాటవ పరీక్షలను వెంటనే నిలుపుదల చేసేటట్లు నూరుకోట్ల ఆసియా ప్రజలు గట్టిగా పనిచెయ్యాలని విజ్ఞప్తి చేసింది

సమావేశం ఈ నెల 11వ తేదీతో ముగిసింది

అణ్వాయుధ పాటవ పరీక్షలను ఆపాలని అమెరికా, బ్రిటన్, రష్యాలను కోరుతూ సభలో తీర్మానించారు

బీహార్ రాష్ట్రంలో అనావృష్టి భయం

పాట్నా, ఆగస్టు 19

బీహార్ రాష్ట్రంలోని 17 జిల్లాలకూ 18 జిల్లాలలో కడచిన రెండు మాసాలనుంచీ వర్షం అన్నది లేదని ప్రభుత్వం నేడొక ప్రకటనలో తెలుపుతూంది.

వర్షాలులేక పోవడంవలన ఊడ్పులు నిలిచిపోయాయి. ఉన్న నారు మళ్ళు ఎండి పోతున్నాయి ఫలితంగా రాష్ట్రంలోని 1 కోటీ 10లక్షల మంది వ్యవసాయ కూలీలకు పనులు లేకుండా పోయాయి.

దర్భాంగా జిల్లాలోని మధుబనిలో ఈవారాంతంలో జరిగిన సభలో ఈ ప్రాంతాలలో ఆకలి మరణాలు ప్రారంభమైనట్లు చెప్పారు

బీహార్ ప్రజా సోషలిస్టు పార్టీకి కార్యదర్శి శ్రీ జగదీశనారాయణచౌబే ఈమధ్య పూర్ణియా జిల్లాలో రమారమి నాలుగువందలగ్రామాలలో పాదయాత్ర సాగించారు విక్రమఖండ్, తరారూ, నసీగంజ్ తాలూకాలలోని మారుమూల గ్రామాలకు వైశాఖాల అందోళనకర పరిస్థితులలో వున్నాయన్నారు.

రోధాస్ తాలూకాలోనూ, భాబువా సబ్‌డివిజన్ అంతటా ఇదేపరిస్థితు లున్నట్లూ తనకు తెలిసినట్లు ఆయన అన్నారు

పెద్ద భూస్వాములూ, వ్యాపారులూ ధాన్యం నిలవచేస్తున్నారనీ, ఫలితంగా ఒక్క సెలలో మణుగుకి 8 రూపాయలకు ధర పెరిగిందని ఆయన అన్నారు

శ్రీ హండూ రాజీనామా

స్టేట్ బ్యాంకి మేనేజింగ్ డైరెక్టరు

కలకత్తా ఆగస్టు 14

స్టేట్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎస్. కె. హండూ రాజీనామాను నిన్న స్టేట్ బ్యాంకు డైరెక్టర్లు ఆమోదించారు. ఈ సమావేశానికి డైరెక్టర్లలోస్టు అధ్యక్షుడు శ్రీ సత్తయ్ అధ్యక్షత వహించారు తనయనకూడా తనపదవికి రాజీనామా నిచ్చారు దాన్ని భారత ప్రభుత్వం అంగీకరించింది. శ్రీ సత్తాయ్ ఈ నెలాఖరున తమ పదవినుంచి విరమిస్తారు. శ్రీ హండూ రాజీనామా ఇవ్వకపోతే ఆయనకూ పదవి 1958 వరకూ వుండేది

అమ్మోనియా ధర పెంచడం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

అమ్మోనియా ధరను టన్నుకు 10 రూపాయలు పెంచడానికి ఎరువుల సరఫరా సంస్థ అనుమతించింది. ఈ పెంపుదల వల్ల ఎరువుల ధరలు పెరగవు అని ఆ సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎం. ఎ. ఖాన్ చెప్పారు.

ఇండియా-చైనాల మైత్రి

పరస్పర స్నేహసహకారాల ఫలితంగా నూతన రూపంధరిస్తూందని చౌ ఎన్ లై ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 18

భారతదేశానికీ, చైనాకూ మధ్య అనుస్రుతంగా వస్తున్న చిరకాల స్నేహం నూతనరూపం ధరిస్తూందనీ, పరస్పర స్నేహ సహకారాలకు అది ఫలితమనీ చైనా ప్రధాని చౌ-ఎన్-లై అన్నారు.

ప్రస్తుతం చైనాలో పర్యటిస్తున్న రెండు ప్రతినిధివర్గాల గౌరవార్థం భారత రాయబారి శ్రీ ఆర్. కె. నెహ్రూ చేసినవిందులో చౌ ఎన్ లై నిన్న ప్రసంగించారు.

వ్యవసాయ ప్రణాళికలనూ, సహకార పద్ధతులనూ పరిశీలించేందుకై రెండు ప్రతినిధివర్గాలు చైనాలో పర్యటిస్తున్నాయి

ఈ విందులో ప్రసంగిస్తూ చౌ ఎన్ లై ఇల్లా అన్నారు.

"ఇదే జరగవలసింది. చైనా ఇండియాలు స్నేహంగా వుండడమే కాదు ఒకరికొకరు తోడ్పడాలి

ఇండియా, చైనాలు రెండూబహుళ జనాకీర్ణాలు. పటుతరం నియంత్రణ విషయమై ఇండియాలో కొంత పరిశోధన జరుగుతూందని విన్నాను సంతోషం ఉభయులకీ అవసరమైన ఈ సమస్యమీద ఒకరి అనుభవాన్ని ఒకరు తెలుసుకోవడం మంచిది"

అంతకుపూర్వం సభలో భారత రాయబారి శ్రీ ఆర్. కె. నెహ్రూ మాట్లాడుతూ బాండుంగ్ సమావేశం నిర్దేశించినవిధంగా ఇండియా చైనాల సాంఘిక, ఆర్థిక సమస్యలపై పరస్పర సహకారం చేసుకొంటున్నాయని చెప్పారు. ఈ రెండు దేశాలే గాక ఆసియా దేశాలన్నీ కూడా ఇదే పద్ధతిలో వృద్ధిపొందగలవన్నారు.

కేంద్ర ఆహార వ్యవసాయశాఖా మంత్రి శ్రీ ఎం. విశ్వనాథ్ చౌ ఆహ్వానం పర్యటిస్తున్న ప్రతినిధివర్గం పెకింగ్ నుంచి స్వదేశానికి ప్రయాణం అవుతూంది రెండోదళం శ్రీ ఆర్. కె. పాటిల్ నాయకత్వాన వ్యవసాయ సహకారసంఘాల పని పరిశీలనకై కెనడా రాష్ట్రానికి బయలు దేరనుంది

అంజార్ ప్రాంతంలో ప్రధాని పర్యటన

భుజ్, ఆగస్టు 18

కచ్‌లో ఇటీవల భూకంపం కారణంగా విధ్వంసమైన ప్రాంతాన్ని నూనుమ్ పర్యంతం పరిశీలించి ప్రధాని నెహ్రూ నేటిరాత్రి ఇక్కడికి తిరిగి వచ్చారు

భూకంపానికి బాగా గురి అయిన అంజార్ నగరంలో 265 వేలమందికి ఆయన కనిపించి ఆశ్వాసనం ఇచ్చారు. కూలి దిబ్బలేలిన ఆ నగరాన్ని ఆయన రాకోసం తోరణాలతో అలంకరించారు ప్రధాని నెహ్రూతో కలిసి రేవులో కూడా కొంతభాగాన్ని చూశారు ప్రధానితోటు రైల్వేల మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, రేవు అధికారి శ్రీ పట్నీనా, పాత అధికారి శ్రీ గణపతిమీడా వున్నారు.

భుజ్‌కు తిరిగివస్తూ ప్రధాని నెహ్రూ భూకంపానికి గురైన మరికొన్ని గ్రామాలనుచూశారు. కూలిపోయిన అంజార్ నగరం స్థానంలో జనాహార్ నగర్ అని ఒక కొత్త పట్నాన్ని కడుతున్నారు. దీనికి ప్రధాని శంకుస్థాపనచేశారు తర్వాత అక్కడాయన ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూభూకంపాలలాంటి ఉత్పాతాలను లెక్కచేయకుండా నిర్భయంగా నిలవాలన్నారు

భుజ్‌నుంచి బయలుదేరేటప్పుడు కూడా కొన్ని గ్రామాలను సందర్శించారు ప్రతిగ్రామంలోనూ మహిళలు ప్రధానిపై గులాబీరేకుల వర్షం కురిపించారు ఆరిపూర్ గ్రామంలో గాంధీజీ చితాభస్మంపై కట్టిన "గాంధీ సమాధి"ని ప్రధాని సందర్శించారు.

మరికొన్ని గ్రామాలలో ప్రధాని ప్రసంగాలు చేశారు.

పొగాకు పరిశ్రమలో అధిక లాభాలు

సిగరెట్టు ఫ్యాక్టరీ యజమానులకే ముట్టుతున్నట్లు ఆంధ్ర ఉద్యోగి ప్రకటన

కర్నూలు, ఆగస్టు 19

ఆంధ్ర రాష్ట్రంలో పొగాకు పరిశ్రమవల్ల వచ్చే లాభాలలో ఎక్కువ భాగం సిగరెట్టు ఫ్యాక్టరీ యజమానుల జేబుల్లోనే పడుతున్నాయని ఆంధ్ర వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ బి. కె. నాయుడుగారు నేడిక్కడ ఉద్ఘాటించారు

ప్రణాళిక ప్రదర్శనంలో ఏర్పాటుచేసిన ఒక సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పొగాకు పండించే వారికి ఆ లాభాలలో న్యాయమైన వాటాకూడా ముట్టడంలేదన్నారు పొగాకురైతులకన్న ఒక రూపాయ పొగాకు కొంటే దాన్ని సిగరెట్లుగా మార్చి 18 రూపాయల సంపాదిస్తున్నారు ప్రభుత్వం తనవిమయాన్ని ఎరిగి లించి పండించేవారికికూడా న్యాయమైన వాటా దక్కేటట్లు చేయగలదని చెప్పారు.

గుజరాతీలకు కాంగ్రెసు ద్రోహం

శ్రీ కామత్ విమర్శ

బొంబాయి, ఆగస్టు

గుజరాతీ ప్రజలు తమ స్వప్నాన్ని సాధించుకొని తీరతారనడంలో సందేహం లేదు. కాకపోతే ఎవరి పొరపాటుకారణం వారికి ఎదురు కష్టాలు వచ్చాయో కాంగ్రెసు నాయకులు మాత్రం వారికి ద్రోహంచేశారు అని పార్లమెంటు సభ్యులు శ్రీ హెచ్. వి. కామత్ నేడిక్కడ పత్రికల వారితో ప్రసంగిస్తూ విమర్శించారు.

బొంబాయిని ద్విభాషా రాష్ట్రంగా ఏర్పరచాలని కాంగ్రెసు ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని బట్టే కనిపిస్తుంది వాస్తవానికి గుజరాతీల ప్రజల సెంటిమెంటే నదీనని శ్రీ కామత్ అన్నారు దాని ప్రత్యేక ఫలితమే ఈ ఆందోళన అన్నారు.

అహ్మదాబాద్ బరోడా ప్రాంతాలలో అయిదు రోజులుపాటు పర్యటించి శ్రీ కామత్ ఇక్కడికి వచ్చారు. అహ్మదాబాదు మున్సిపల్ ప్రతినిధులతో జరిగిన కాలపులను గురించి న్యాయవిచారణ జరిపించాలని ఆయన కోరారు. అత్యాచారాలు జరిపిన పోలీసులను శిక్షించాలన్నారు. గాయపడిన వారికీ, మరణించిన వారి కుటుంబాలకూ పరిహారం ఇవ్వాలన్నారు పోలీసులు నిషిద్ధమైన డం డం తుపాకి గుళ్ళను వాడినట్లు అనుమానంగా వుందని ఆయన ఒక కుతుని ఫోటోను పత్రికలవారికి చూపించారు

విజయవాడలో ఆంధ్ర ప్రభుత్వోద్యోగులసదస్సు

వేతన నిర్ణాయక సంఘాన్ని నియమించాలని పలువురుకార్మికనాయకుల ప్రసంగాలు

విజయవాడ, ఆగస్టు 19

ఆంధ్ర ప్రభుత్వ ఉద్యోగుల సదస్సు నేడిక్కడ కార్మిక సంఘాల సంఘటనకార్యదర్శి శ్రీ బి. యస్. మల్లిఖార్జునరావుగారి అధ్యక్షతన జరిగింది

వివిధ శాఖలలోను పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఒకేరకం జీతాలుండాలనీ, ప్రభుత్వసంస్థలలోని తగాదాల నన్నింటినీ త్వరలో పరిష్కరించాలనీ రాష్ట్రప్రభుత్వోద్యోగుల జీతాల స్కేళ్ళను పునఃపరిశీలన చేయడంతోపాటు ఒక వేతన నిర్ణాయక సంఘాన్ని ఏర్పరచాలనీ ఈ లోగా హైద్రాబాదు ప్రభుత్వ ఉద్యోగుల జీతాల స్థాయికి ఆంధ్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలను పెంచాలనీ కోరడం ఈ సదస్సు ఆశయం

వివిధ ప్రభుత్వ పరిశ్రమల్లోను గల తగాదాలను గురించీ జీతాలలో గల వ్యత్యాసాన్ని గురించి అనేకమంది కార్మిక నాయకుల సదస్సులో ప్రసంగాలు చేశారు. అందుకే ఒకేలాంటి జీతాలను నిర్ణయించడం కోసం ఒక వేతన నిర్ణాయక సంఘాన్ని ఏర్పరచవలసిన ఆవశ్యకతనుఅంతా నొక్కి చెప్పారు

ఈ సదస్సులో ప్రసంగించిన వారిలో పార్లమెంటు సభ్యుడూ, ఆంధ్ర రాష్ట్ర ట్రేడుయూనియన్ కాన్సిలు అధ్యక్షుడూ అయిన శ్రీ కె. ఎల్. నరసింహంగారు, శాసన సభ్యుడు శ్రీ బి. టి. ఎ. నరసింగరావు, ఆంధ్ర పేపరు మిల్లు కార్మిక సంఘ అధ్యక్షుడు శ్రీ యం. చంద్రశేఖరం, ఆంధ్ర ఆప్తుత్రి పనివారలసంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. వి. భద్రం, ఆంధ్ర హైకోర్టు ఉద్యోగుల సంఘం కార్యదర్శి కె. సత్యనారాయణగార్లు ముఖ్యులు.

ఈ సదస్సును ఆంధ్ర ఆప్తుత్రి పనివారలసంఘం, పి. డబ్ల్యు. డి. పనివారిసంఘం, విద్యుచ్ఛక్తి పనివారల సంఘం, పేపరు మిల్లు కార్మిక సంఘం, వ్యవసాయశాఖ సంఘం, హైకోర్టు పనివారల సంఘం మున్నగు వారి సంయుక్త ఆధ్వర్యాన జరిగింది.

దౌర్జన్య చర్యల విరమణ ప్రకటన

సైప్రస్ దేశభక్తుల సంస్థ కరపత్రం

నికోసియా, ఆగస్టు 18

సైప్రస్ దేశభక్తులసంస్థ ఇవోకా దౌర్జన్య చర్యలను నిలుపుదల చేసినట్లు ప్రకటన యీ దీవి సమస్య శాంతియుతంగా పరిష్కరించబడేటందుకు అవకాశం కలిగిస్తున్న మొదటి అడుగు - అని సైప్రస్ అధికారి ఒకరు అన్నారు.

ఇవోకా రెండు రోజుల క్రితం ప్రకటించిన కరపత్రంలో దౌర్జన్య చర్యలను నిలుపుదల్తున్నట్లుండేగాని పూర్తిగా, ఎప్పటికీ మానుకొంటున్నట్లు లేదని ఆ అధికారి తెలిపారు.

ఇవోకా ప్రకటించినా కరపత్రం మీద ఆ సంస్థ జనరల్ డిగ్రీనస్ సంతకం పెట్టాడు డిగ్రీనస్ అన్నది మారుపేరనీ గ్రీకుసైన్యంలోకర్నల్‌గా పనిచేసి రిటైరయిన జార్జిగ్రివాస్ అనేది. ఆయన అసలుపేరనీ చెప్పడం లేదు. ఈయనను పట్టిస్తే పదివేల పౌండ్ల బహుమతి ఇస్తామని బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించింది

ఇవోకా ప్రకటనపై సైప్రస్ గవర్నరు సర్ జాన్ హార్డింగ్ వ్యాఖ్యానిస్తూ దీని చరిత్రలో ఇదొక ప్రధాన మట్టు కాగలదన్నారు. దీనిని ఆధారం చేసుకొని ముందుకు పోగడానికి అవకాశం లభిస్తూంది అన్నారు.

సాహిత్యవారం నెం 1

ఆంధ్రదేశం

ఆంధ్రప్రజలు – సిరిసంపదలు	కె. ఎస్. రెడ్డి, ఎస్. వి. నరసయ్య	2 12
ఆంధ్రుల సంక్షిప్త చరిత్ర ఏటుకూరి బలరామమూర్తి		2 8

నవలలు

గోదాన్	ప్రేమచంద్	3 12
గబన్	,,	3 0
ప్రేమచంద్ కథలు	,,	2 0
ప్రతిజ్ఞ	,,	2 8
మంగళసూత్రం	,,	0 12
చంఘిజ్ ఖాన్	కెన్నెటి పూరి	4 8
బాగోగులు	ఇల్యా ఎహ్రెన్‌బర్గ్	2 8
స్పార్టకస్	హోవర్డ్ ఫాస్ట్	4 8
హిరోషిమా	లోబకోకస	3 4
ప్రతాపరుద్రీయం	పాన్నఖారి రాధాకృష్ణ	2 4
సింహసేనాపతి	రావూరి సాంఖ్యాయన్	3 0
కూలీ	ముల్క్‌రాజ్ ఆనంద్	4 0
గజదొంగ నికోలా	ఇవాన్ ఓల్బ్రహ్ట్	2 4
ఓనమాలు	లాజరుమోహన్	2 4

గురజాడ రచనలు

వ్యాసచంద్రిక	(వ్యాససంపుటి)	1 8
మహాకవి డైరీలు	(డైరీలు)	2 8
కన్యాశుల్కం	(నాటకం)	2 0

సిద్ధాంత గ్రంథాలు

కమ్యూనిస్టు ప్రణాళిక	మార్క్స్-ఎంగెల్స్	0 12
వైరుధ్యం	మావో-సే-టుంగ్	0 9
పార్టీ నిర్మాణం	లీ-షావో-చీ	1 8
అర్థశాస్త్ర ప్రాథమిక పాఠాలు	విజయకుమార్	1 8
సోషలిజం-ఊహాజనితం-శాస్త్రీయం	ఎంగెల్స్	0 12
ప్రజల-ప్రజాతంత్ర నియంతృత్వం	మావో	0 8

రాజకీయ గ్రంథాలు

ఈజిప్ట్	కంఠంపాటి సత్యనారాయణ	0 4
కాశ్మీర్	,,	0 8
క్విట్ గోవా		0 3
ఇండో-సోవియట్ మైత్రి	ఉప్పుల లక్ష్మణరావు	0 5
భారత కమ్యూనిస్టుపార్టీ నాల్గవ మహాసభ రాజకీయ తీర్మానం		0 5

తత్వశాస్త్రం

పరిణామవాదం	చలసాని వాసుదేవరావు	0 12
గతిశాస్త్రీక భౌతికవాదం	కంఠంపాటి (సీనియర్)	1 0
భారత తత్వశాస్త్ర పరిశీలన	టి. వెంకటేశ్వరరావు	3 0

విజ్ఞాన గ్రంథాలు

ప్రాణులు – ప్రపంచం	కొడవటిగంటి	1 0
శాస్త్రపరిశోధనలు		1 0

గేయాలు

మహాప్రస్థానం	శ్రీ శ్రీ	1 0
మహాంధ్రోదయం	జాషువా	1 8
నాగార్జున సాగరం	శాశాయణరెడ్డి	1 8
పెన్నేటి పాట	విశ్వం	1 8

బుర్రకథలు

కష్టజీవి	సుంకర సత్యనారాయణ	0 8
రుద్రమదేవి	,,	0 6
సీతారామరాజు	,,	0 4

నాటకాలు - నాటికలు

ఇన్‌స్పెక్టర్-జనరల్	గోగోల్	1 2
గిత్తలబేరం	సుంకర	1 4
భూమికోసం	,,	1 4
పెత్తందారు	కోడూరి అప్పయ్య	1 0
అంత్యార్పణ	ఆత్రేయ	0 4

బాలసాహిత్యం

బాల వాచకం	చిరంజీవి	0 6
తెలుగు పూలు	,,	0 6
ఎర్ర గులాబి	,,	0 6
బాల భాష	చేటూరి ప్రభాకరశాస్త్రి	1 8

చైనా

చైనా రాజ్యాంగచట్టం		1 0
చైనా అరుణతార		3 0

ఇతరములు

ప్రేమచంద్ జీవితం	శివరాజీవేది	2 0
బల్లకట్టు పావయ్య	మా గోఖలే	1 4
ప్రజావాఙ్మయం	చింతా దీక్షితులు	1 8
వ్యావహారికాంధ్ర మహాభారతము ప్రకటించిన అప్పలస్వామి		
ఆదిసభా పర్వము		5 0
అరణ్య పర్వము		5 0
వ్యావహారిక భగవద్గీత		1 0
భారత మహిళ	రామచంద్రారెడ్డి	0 10
సోవియట్ యూనియన్ శాంతికోసం ఎందుకు పోరాడుతోంది?	కార్లో	0 2
యంత్రశక్తి సాయంతో సోవియట్ ప్రజల పురోగమనం	చెర్కోవిచ్	0 3

విశాలాంధ్ర ప్రచురణాలయం
బుకింగ్‌హాంపేట రోడ్డు విజయవాడ 2

'హాజరుసంఖ్య పెంపుదల నిరక్షరాస్యతకు దారితీస్తుంది'

రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షుని హెచ్చరిక

విజయవాడ, ఆగస్టు 17

ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ వెన్నపాటి లక్ష్మయ్యగారిలా ప్రకటిస్తున్నారు.

ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాలలలో ఉపాధ్యాయులుకుండవలసిన విద్యార్థుల సరాసరి హాజరును పెంచుకూ ప్రభుత్వము ఉత్తర్వు ఒకటి అక్టోబరు 1 వ తేదీనుండి అమలు జరపవ నిశ్చయించింది. అందువలనవచ్చే ప్రమాదాన్ని ఆంధ్ర ప్రభుత్వం గుర్తించక పోయిందా? లేక ప్రాథమిక విద్యలో ప్రధాన మార్పు తేదలచి పోయిందా? అని ప్రతిజాతి ఆలోచించవలసియుంది. ఒక మార్పు తీసుకువచ్చేముందు దాని బాగోగులను క్షుణ్ణంగా పరిశీలించాలని అందరూ అంగీకరించిన విషయం. విద్యావిధానంలో కొచ్చే మార్పులను ముఖ్యంగా ఆలోచించాలి కూడా.

హాజరుసంఖ్య పెంపుదల

ప్రస్తుతం ప్రభుత్వంచేసిన మార్పు వల్ల విద్యార్థుల హాజరు సంఖ్య తీవ్రంగా పెంచబడుతుంది.

ఉపాధ్యాయుల సంఖ్య	ఇప్పటున్న సరాసరి హాజరు	పెంపుతర్వాత హాజరు
1	20	25
2	30	40
3	50	65
5	90	115
8	150	190
10	190	240

పిటిపిట్టి ప్రతి పదిమందికి ముగ్గురు ఉపాధ్యాయులు నియమింపబడుచున్నారు. ఒకవైపు భారత ప్రభుత్వం మొదలు ఆంధ్ర ప్రభుత్వంవరకు నిరుద్యోగ నిర్మూలనకు పథకాలు తయారు చేస్తున్న సమయంలో, విద్యావిధానాన్నంతా ప్రభుత్వం తీసుకొనుటకు నిర్ణయించి వెల్లారు తీల్లు నుండి ప్రారంభించిన సమయంలో, ఆరేళ్ళ సంవత్సరాలుగా విడిపడియున్న ఆంధ్ర ప్రజానీకం ఏకమై విశాలాంధ్ర ఏర్పడబోయే తరుణంలో, ఉపాధ్యాయులు వేలమంది నిరుద్యోగులు లవుతున్నారు. ఇది ఎందుకు ప్రభుత్వం తలపెట్టింది?

ఇప్పుడు 25 మంది బిడ్డలకు సరాసరి హాజరుండాలని నిర్ణయించటం గ్రామాలుండుచుటకుమాత్రమే అయితే అసలు తరగతిలో 30, 35 మంది ఉన్న పుడుగాని ఆ యా ప్రాంత పరిస్థితులలో ఈ సరాసరి హాజరు రాదు. అంటే ప్రతి ఉపాధ్యాయుని 35 మంది పిల్లలకు విద్యాబోధ జేయమని నిర్ణయించుకున్నారు. ఇది ఎలా మెంటరీ స్కూళ్లలో సాధ్యమా?

పసిబిడ్డల మనస్తత్వం

ఈ పాఠశాలలో 6 నుండి 10 సంవత్సరాలలోపు వయస్సు విద్యార్థులుంటారు. వారికి బడికి వచ్చేదప్పటికి సరిగా ముక్కు తుడుచుకోను సూడా చేతగాదు. మనకున్న పరిస్థితుల ననుసరించి ప్రస్తుత కుటుంబాల సాంప్రదాయాల ననుసరించి సంస్కృతం మాట్లాడే విద్యార్థినుండి "బూరుకు మాట్లాడేవారివరకూ ఉంటారు. అవి పట్టినాని మాటలు, "అన్నము తిన్నాను" అని ఒకడంటే "మాదు త్రాగా"వని మరొక డంటాడు. పాన్న పెళ్ళాం అని ఒకడనగలిగితే, "అయ్యో దొబ్బేశాడు" అని మరొకడు పలుకుతాడు అంటేశాడు. ఆటపాటలలో ఆడుకొనేవాడు ఒకడైతే గోలీలు ఆడేవాడు మరొకడు. పిట్టలుగొట్టి ప్లానుచేసేవాడు వేరొకడు! "హో హో" అంటూ వ్యవసాయము పాగించేవాడు మరొకడు పీరకండతో బడికివస్తాడు

ఈవిధంగా-తచ్చిన తరగతి బాలబాలు, ఆలోచనలు గల పసిబిడ్డల మనస్తత్వాలను ముందు అర్థం చేసుకోవాలి. వారందరి మనస్సులు ఒకే పర్యాయం పాఠంలోని విషయం మీద లగ్నమయినట్లు యా జాతి అప్పుడు అన్ని స్థాయిలలోనున్న విద్యలకు అర్థమయ్యేలా బోధన చేయాలి వారికి చెప్పేవిషయం వారి మనస్సులకు హత్తుకుపోయేలా ఉండాలి. వారిని విద్యాపరులుగా తయారుచేయుటే గాక పైలోకాన్నీ నిర్మించే మానవులుగా రూపొందించాలి. ఇది ఎంత కష్టతరమైనదో భాధ్యతతో ఆలోచించిన ప్రతివారికి అర్థమవుతుంది.

ఇది గుర్తించకపోయితే 35 మంది విద్యార్థులకు ఉపాధ్యాయుడు తన భర్మం సరిపోర్చగలడా? సరిపోర్చ బూనుకున్నా సాధ్యపడుతుందా? అని ఆలోచించి నిర్ణయాలు చేయాలి. ఒకవైపు విద్యార్థులు తగ్గిపోతుందని గగ్గోలు పెట్టుతున్న పెద్దలే, అందులో ప్రభుత్వములో నున్నవారే, ఈ విషయం ఆలోచించకుండా చేస్తున్నారనే విషయం గమనించాలి మనకేళాన్ని నిరక్షరాస్యతను నిలబడా చేయాలని కాంక్షించిన బ్రిటిషు ప్రభుత్వమే 20 సరాసరి హాజరును ఎన్నో సంవత్సరాలుగా అమలు జరుపుతూ వచ్చియుంటే మన ప్రభుత్వం ఆ సంఖ్యను తగ్గించో, లేక అంతకంటే పట్టిన్నైన విద్యాశాలలు కలిగించుట మాని సంఖ్యను పెంచ తలపెట్టినదంటే ప్రజల బిడ్డల విద్య పెంపుచేయదలచిందా? లేక తగ్గించదలచిందా?

న్యాయంగా ఆలోచించి చేయ ప్రభుత్వం ఒకమార్పు తీసుకురాదలచినప్పుడు అందుకు సంబంధించిన ప్రతివారి అభిప్రాయం తీసుకోవాలి. ముఖ్యంగా అందులో అనుభవమున్న వారి అభిప్రాయం అవసరం. రాజాజీ ప్రవేశపెట్టిన మార్పు విద్యావిధానం రద్దుచేసుకొన్నతరువాతి కూడా ఉపాధ్యాయుల అభిప్రాయం తీసుకొనకుండా హాజరుసంఖ్యను పెంచటం విచారించదగిన విషయం.

జీతాల సమస్య

ఈవాడు యింతటి గడుసరి భాధ్యతలు గల ప్రాథమికోపాధ్యాయుల జీతాల సమస్య చాలా ముఖ్యమైనది. కేంద్ర ప్రభుత్వంకూడా ఈ విషయంలో ముందుకు వచ్చింది. అదనపు ఖర్చులో సగభాగం భరిస్తానని చెప్పింది. అయినా మొండివేయి చూపిస్తున్న ఆంధ్రప్రభుత్వం ఇన్ని ప్రమాదాలకు కారణమౌతున్న హాజరు సంఖ్య పెంపుదల ఉద్దేశము చేయుటకు ఎందుకు పూనుకున్నది? ఇది ప్రజల బిడ్డల విద్యాభివృద్ధినా? కంటుపడని నిరక్షరాస్యతను పెంచుతుందని తెలియదా?

ప్రస్తుతం ఉపాధ్యాయుల ఆర్థిక స్థితిని దృష్టిలో పెట్టుకొని విద్యాబోధ సరిగా చేయగలుగునుకారణ గుర్తించి జీతాల పెంపుదలకు అందరూ ముందుకు వచ్చేలప్పటికి ఆంధ్ర ప్రభుత్వం హాజరు సమస్యను ముందుకు తీసుకువచ్చి, వారి దృష్టిని త్రోక్కివేయ పూనుకున్నట్లు తోస్తున్నది. గాన జీతాల పెంపుదల సమస్య, హాజరు సంఖ్యల తగ్గింపు సమస్యలు రెండూ ప్రధానమైనవి ప్రజలూ, ఉపాధ్యాయులూ, ప్రక్కదారి పడకుండా ఈ రెండు సమస్యలు ప్రభుత్వము పరిష్కరించేవరకు ఆందోళన సాగించవలసి యుంటుంది.

వైరా రైతుల విజయం

వ్యవసాయశాఖ నిర్ణయానికి వ్యతిరేకంగా జిల్లాకలక్టరు ఉత్తర్వు

వైరా, ఆగస్టు 18

ఖమ్మంజిల్లా వైరా, బ్రాహ్మణపల్లి గ్రామాలకు చెందిన 80 మంది పేద రైతుల భూముల స్వాధీనానికి వ్యవసాయశాఖ చేసిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా రైతుల విజ్ఞప్తిమేరకు జిల్లా కలక్టరు 'స్టే' ఆర్డరు జారీచేశారు.

వైరాలో వ్యవసాయశాఖ కాలువ ఏర్పాటుచేసిన "పెస్టింగుప్లాటు"ను పేదరైతులుకలిగిన 80 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవలెనని పూనుకొంది దీనికి వ్యతిరేకంగా తీవ్ర ఆందోళనచేసి తమకు న్యాయం కలిగించాల్సిందిగా కలెక్టరుకు, ముఖ్యమంత్రికి విజ్ఞప్తులు పంపుకున్నారు

రైతుల విజ్ఞప్తిమేరకు కలెక్టరు పై ఉత్తర్వులను జారీచేశారు (పి. వి)

రాజమండ్రి

రాజమండ్రి పిఠాపురం యువజన సంఘపు సభ్యుల సమావేశం ఇటీవల జరిగింది. యువజన సంఘం ఆశయాలను, యువకుల కర్తవ్యాలను వివరిస్తూ శ్రీ గోర్లంక మాట్యంగారు మాట్లాడారు. శ్రీ ఎ. సూర్యనారాయణ మూర్తిగారు అధ్యక్షులుగా 16 సభ్యుల గల నూతన కమిటీని ఎన్నుకున్నారు. యువజన సంఘం తరపున ఆటల పోటీలు, రాత్రి పాఠశాలలు నడపాలని నిర్ణయాలు తీసుకున్నారు.

వైరాలో మహిళా సంఘం స్థాపన

వైరా, ఆగస్టు 16

ఖమ్మంజిల్లా వైరా కమ్యూనిటీ డెవలప్‌మెంటు కేంద్ర మహిళా సంఘ సమావేశం కమ్యూనిటీ డెవలప్‌మెంటు అధ్వర్యాన యీ నెల 15 వ తేదీన ఇక్కడ జరిగింది. సమావేశానికి శ్రీమతి కాకేశ్వరిగారు అధ్యక్షత వహించారు. హైస్కూలు విద్యార్థినులు కొమ్మన లీలావతి, వల్లమల కస్తూరి, తాళ్ళ లక్ష్మి, కొండబోలు లలిత మొదలగువారు సమావేశానికి దర్శనం ఏర్పాటుచేశారు. సమావేశానికి వచ్చిన కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వరరావు, హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. వి. వెంకటరత్నం, వైరా పంచాయితీబోర్డు ప్రెసిడెంటు శ్రీ సంపత్కుమార్ గార్లు ప్రత్యేకంగా ఆహ్వానింపబడ్డారు.

శ్రీయుతులు కె. వి. వెంకటరత్నం, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ హెతిమాదుల్ హక్ గార్లు స్వాతంత్ర్య దినోత్సవప్రాముఖ్యతను విపులంగా వివరించారు. శ్రీవి. వెంకటేశ్వరరావుగారు మహిళాసంఘాల ఆవశ్యకతను గురించి మాట్లాడారు. శ్రీమతి కొండబోలు శేషారత్నంగారు మాట్లాడుతూ కమ్యూనిటీ డెవలప్‌మెంటు కేంద్రము లోని 129 గ్రామాలలో గ్రామ మహిళాసంఘాలను ఏర్పాటు చేసి మహిళల విజ్ఞానాభివృద్ధికి పాటుపడాలని వి. డి. ఓ గారిని కోరారు. మరికొందరు మహిళలు మాట్లాడిన పిదప కమ్యూనిటీ కేంద్ర మహిళా సంఘానికి శ్రీమతి కొండబోలు శేషారత్నంగారు అధ్యక్షురాలుగాను, శ్రీమతి పద్మావతిగారు కార్యదర్శిగాను మరి 9 మందిని కార్యవర్గ సభ్యులుగాను ఎన్నుకున్నారు. సమావేశానికి హాజరుకావలసిన మహిళలు హాజరయ్యారు కొమ్మన లీలావతిగారి కందుకు సమర్పణతో సభా కార్యక్రమం ముగిసింది.

ఖమ్మంజిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ సభలు

వైరాలో విద్యార్థుల ఊరేగింపు

వైరా, ఆగస్టు 16

ఖమ్మంజిల్లా వైరాలో కమ్యూనిటీ డెవలప్‌మెంటు బ్లాక్ ఆధ్వర్యాన స్వాతంత్ర్య దినోత్సవం అతి వైభవంగా జరిగింది. ఉదయం 8 గంటలకు హైస్కూలు విద్యార్థుల స్కౌటు బ్యాండు వాయిద్యం మంగళధ్వనులుగా కదలుకుంది విద్యార్థులు మహోన్నత శ్రీ శ్రీ రచించిన 'మరో ప్రపంచం' అనే గేయాన్ని పాడుచేస్తూ పాడుతుంటే ఊరేగింపుగా బయలుదేరారు మధిర తాలూకా కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వరరావు, హైస్కూలు ఛీఫ్ డిటి సూపర్ లు ఉపాధ్యాయులు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ హెతిమాదుల్ హక్, పంచాయితీ అధికారులు తదితర ప్రముఖులు ఊరేగింపులో పాల్గొన్నారు. ఊరేగింపు డెవలప్‌మెంటు ఆఫీసు, హైస్కూలు గాంధీచౌక్ మొదలగు ప్రదేశములన్నిటిపై పతాకోత్సవంలో పాల్గొన్నది.

బహిరంగసభ

రాత్రికి జరిగిన బహిరంగసభకు శ్రీ హెతిమాదుల్ హక్‌గారు అధ్యక్షత వహించారు. శాసనసభ్యులు శ్రీ కొండబోలు వెంకయ్య, మధిర తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాకాని నాగభూషణం, పంచాయితీ అధ్యక్షుడు సంపత్కుమార్ గార్లు మాట్లాడారు. అధ్యక్షులు మాట్లాడుతూ కాలకీయ స్వాతంత్ర్య యుద్ధ మనియీ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జయప్రదం చేస్తున్నందుకు ఆనందం తోటి పాన్ని వెలిబుచ్చారు తరువాత వైజ్ఞానిక పోటీలు, ఆటల పోటీలలో గెలుపొందినవారికి అధ్యక్షులు బహుమతులు పంచారు. సోమవల్ ఎడ్యుకేషనల్ ఆర్గనైజరు శ్రీ మోహన్ రెడ్డిగారి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

మధిర తాలూకాలో

ఖమ్మంజిల్లా తల్లాడ, కల్లూరు, వెంకూరు, పాలడుగు, పెంటపల్లిలో వైరా కమ్యూనిటీ డెవలప్‌మెంటు బ్లాకు అధ్వర్యాన స్వాతంత్ర్య దినోత్సవ సభలు అతి వైభవంగా జరిగాయి. ఆటలపోటీలు, వైజ్ఞానిక పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచారు.

శ్రీ నవవృష్ణ చాదరి తన జీవిత కాలాన్ని భూదానానికి అంకితం చేయవలసిందిగా పిలుపునిచ్చి మరో మహాయజ్ఞం ప్రారంభించారు.

పనిసిబట్టి వేతనాలు

నిర్ణయించాలని రాష్ట్ర యునైటెడ్ ఐ. యల్. టి. డి వర్కర్సు యూనియన్ సభ డిమాండు

రాజమండ్రి, ఆగస్టు 16

ఐ. యల్. టి. డి. కార్మికుల వేతనాలు పనిసిబట్టి నిర్ణయించాలని కోరుతూ యునైటెడ్ ఐ. యల్. టి. డి. వర్కర్సు యూనియన్ అయిదవ వార్షిక మహాసభ తీర్మానించింది.

యునైటెడ్ ఐ. యల్. టి. డి. వర్కర్సు యూనియన్ రెండవ వార్షిక మహాసభ యీ నెల 12 వ తారీకున శ్రీ కె. యల్. నరసింహం అధ్యక్షతన ఇక్కడ ప్రారంభమైంది. అధ్యక్షుడు యూనియన్ జండా ఆవిష్కరించారు. యూనియన్ ఆవరణలో ప్రత్యేకముగా ఏర్పాటు చేయబడిన పందిట్లో యీ మహాసభ జరిగింది. సుమారు వేయిమంది కార్మికులు హాజరయ్యారు.

ఇటీవలయూనియన్ ఆర్గనైజరుగా పనిచేస్తూ మరణించిన శ్రీ వాసంశెట్టి రామన్న, తదితర కార్మికుల మరణానికి సానుభూతి తెలియజేశారు. శ్రీ రామన్న కుటుంబానికి సంతాప తీర్మానం చేసి రు. 50-0-0 ఆ కుటుంబానికి కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు. సమావేశానికి హాజరుకావలసిందిగా కార్మికులకు అందచేశారు.

శ్రీ జి. ఎస్. కాలాజీరావు మహాసభను ప్రారంభిస్తూ ఐ. యల్. టి. డి. కార్మికుల చిరకాలవాంఛ 'స్టేట్ యూనియన్' ఏర్పాటై సంఘటిత శక్తితో పనిచేయుటకు యీనాడేర్పడిన పని, ఈ సంవత్సరము జాతీయ అభివృద్ధిభారత సమస్యతో అనుబంధం కాకపోయినట్లు పరిస్థితి ఏర్పడిందన్నారు. భారతదేశంలో పాగాకు పంటలో ప్రధాన స్థానంగల ఆంధ్రలో పాగాకు పరిశ్రమలకు జీవనాడి పనిచేసేవారు పేరుతో ప్రభుత్వ శాసనాలు కక్షిపంపకేయబోవడం అన్యాయమని అన్నారు.

భారత కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. థామస్ ప్రవేశపెట్టిన వార్షిక నివేదిక, ఆర్థిక నివేదికను ఆమోదించారు. కార్యదర్శి ప్రవేశపెట్టిన ఈ క్రింది తీర్మానాన్ని తీర్మానాన్ని కొన్ని సవరణలతో మహాసభ ఆమోదించినది.

(1) ఐ. ఎల్. టి. డి. మోటేజి మెంటుకు, కార్మికులకు మధ్య సుహృద్భావము ఏర్పడుటకు ఆంధ్ర స్టేట్ యూనియన్‌ను శాలయాపన తెలుపుచూ సుస్థిరంచాలి. (2) (క) ప్రస్తుతమిస్తున్న వేతనాలకు ప్రభుత్వ "ఆఫర్ వేజ్ కమిటీ" సూత్రాలకు అనుగుణ్యంగా లేవు. వాటిని సవరించి లోగా కాలము ఆలస్యం అవకుండా చేయాలి. (ఖ) సంవత్సరం పొడుగునా పనిచేస్తున్న కార్మికులందరికీ పైడ్ లీవ్ బ్యాండ్రుగా చేస్తూ శాస్త్రీయ పద్ధతులలో పనిచిట్టివేతన నిర్ణయించాలి. (ఇ) ప్రస్తుతమున్న కార్మికుల నిపుణతలపై పరిశీలన జరపాలి. (ఈ) మేస్త్రీలందరికి సాధారణ కార్మికులకన్నా రెండు అణాలు పెంచాలి. (3) ప్రస్తుతమిస్తున్న బోనస్ గిఫ్టు పద్ధతిమార్చి జాల్లు మాసాలు వేతనం బోనసుగా యివ్వాలి (4) నీజనటు కార్మికులందరికీ ప్రావిడెంటుఫండు స్కీము వర్తింప జేయాలి. (5) రిటైరైన అను భవజ్ఞుల పరిమితి 55 నుండి 60 సంవత్సరాలు పెంచాలి (6) ప్రస్తుత 'గ్రాట్యుటీ' నిబంధనలు మార్చి వాటిస్థానే ప్రతిసంవత్సరం 15 దినముల వేతనం, కనుపుధర్మం కలిపి యివ్వాలి (7) రిటైర్ అయిన, చనిపోయిన 'మెడికల్ అన్‌ఫిట్' అయిన వారిస్థానే బదిలీలున్నదీసుకోవాలి. (8) ఫ్యాక్టరీలో క్యాజువల్ కార్మికులు ఎక్కువ సంఖ్యగా వాడుకొని అవకాశం కల్గించాలి. (9) హాస్టళ్ళు, మార్కర్లను వర్క్‌మెంటుచేసి యూనిఫారం యిండ్లవసతి కలిగించాలి. నీజనులు వర్కర్సను నీనియారిటీనిబట్టి పర్మనెంటు చేయాలి. (10) రంపెనీలో డెబ్బతగిలిన నీజనులు కార్మికులకు పర్మనెంటుచేసి సంవత్సరంపొడుగునా పనిచెప్పాలి. (11) మూడు షైఫ్టుల అంతరాన్ని మారుచుండినట్టి ఫ్యాక్టరీ కార్మికులకు ట్రాన్సుపోర్టు సౌకర్యం కల్గించాలి. (12) 1948 లో తొలగించిన 56 మంది కార్మికులను తిరిగి పెట్టుకోవాలి.

ధన్యవాద తీర్మానములు పెట్టి, పేద ప్రజలకు చౌకదరుల్ వ్యాపారియం అమ్మించాలనీ, కరవుదెబ్బతిన్న ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం సహాయంలో సహకరించాలని తీర్మానించారు.

శ్రీ కె. యల్. నరసింహారావు పార్లమెంటులో ప్లాంటేషను లేబర్ యాక్టు, లేబరు కోర్టులను స్థానిక, రాష్ట్ర జాతీయ లేబరు కోర్టు బిల్లు రూపొందుతున్నదని, కాంగ్రెసు ప్రభుత్వం కార్మికుల పురోగామిత్వ కార్యక్రమాన్ని చెప్పినా చాలా ఇబ్బందులలో వెనుకాడుతుందని జ్ఞప్తికి తెచ్చి కార్మికుల ఆందోళన ద్వారానే కార్మికులకు సంక్షేమమును చేకూర్చే చట్టాలు రాగలవన్నారు. మూడురోజుల మహాసభను విజయవంతమైనదిగ అవసరమైన ఫ్యాక్టరీ కార్మికులను అభినందించారు.

శ్రీమల్లుమిల్లి మూర్తారెడ్డిగారిని అధ్యక్షునిగను, శ్రీ వి. వెంట్రాయుడుగారిని ఉపాధ్యక్షులుగను, శ్రీ కె. రామస్వామిగారిని కార్యదర్శిగను, శ్రీ గొద్దాటి కేశయ్య, వి. వెంకటస్వామిగార్లను సహాయ కార్యదర్శులుగను శ్రీ వై. వెంకన్నగారిని కోశాధికారిగను శ్రీ కాడి సత్తిరెడ్డిగారిని ఆర్గనైజరుగను, మరుగారు 21 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

రాత్రి వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి. "వీరాభిమన్యు" బుర్రకథను వెంకట్రావుబృందం తమ ప్రాంతాన్ని తీసుకొని వివరించారు.

కార్యవర్గ సమావేశం

ఆంధ్రస్టేటు ఐ. యల్. టి. డి. కంపెనీ వర్కర్సు యూనియన్ కార్యనిర్వాహకవర్గ సమావేశం ఈ నెల 12 వ తేదీన అనుపత్తి యూనియన్ ఆఫీసులో శ్రీ కె. యల్. నరసింహం (ఎం. పి) గారి అధ్యక్షతన జరిగినది.

సమావేశానికి విజయవాడ, రాజమండ్రి, నిడదవోలు, తాడిపాండ, త్రోవగుంటు, ముక్కళ్ళ, గుంటూరు, అనపర్తి, కొప్పూరు, భద్రాచలం, తోట్లదేవు, కాకినాడ, పర్యూరు, పిఠాపురపట్టి మొదలగు బ్రాంచీలనుండి ప్రతినిధులు హాజరైనారు.

రాష్ట్ర యూనియన్ అధ్యక్షులైన శ్రీ కె. యల్. నరసింహంగారు కలకత్తాలో జరిగిన అఖిలభారత ప్రగతి కార్మిక మహాసభ తీర్మానాలను వివరించారు. రాష్ట్రసంఘ కార్యకలాపాలను సమీక్షిస్తూ యూనియన్ బలీయమైన రాష్ట్రవ్యాపిత సంఘంగా రూపొందిందని చెప్పారు. మోటేజి మెంటు ఇంగను ప్రధాన సమస్యలపై చర్చలకు తేదీ నిర్ణయించ వేదని, కొన్ని స్థానిక సమస్యలు పరిష్కరింపబడకుండా వున్నవని తెలియజేస్తూ, కార్మిక బర్యతద్వారా తమ హక్కులు సాధించటానికి ప్రతి బ్రాంచి తన నిర్మాణాన్ని కట్టుదిట్టం చేసుకోవాలని చెప్పారు. జమా-ఖర్చు లెక్కలను కమిటీకి తెలియపర్చారు.

ఈ సమావేశంలో యూనియను నిర్మాణ సమస్యలపై ప్రధాన చర్చలు జరిగాయి. యూనియన్ కార్యక్రమాలకు తరిపీడునిచ్చుటకు యూనియన్ తరపున పత్రికా ప్రకటనలను నిర్గమించాలని నిర్ణయించారు. రాష్ట్ర మహాసభ దేశంలో జరుపుటకు తీర్మానించారు.

ఈ సందర్భంలోనే ఉత్తర గోదావరి జిల్లాల జనరల్ కౌన్సిల్ సమావేశంకూడా శ్రీ కె. యల్. నరసింహారావుగారి అధ్యక్షతన ఇక్కడ జరిగింది.

ప్రపంచంలో మహోత్కృష్టమైన బాధానివారిణి

వాపు, కాలినప్పుడు, పొక్కులు, గాయాలనివారణకు మిక్కిలి నిరపాయమైన, నిశ్చయమైన సాధనం

ప్రమాదాలు సంభవిస్తేయిగనుక ఎల్లప్పుడూ జామ్ బక్‌ను అందుబాటులో ఉంచుకొండి. జామ్ బక్ బాధోపశమనకారిణి. జామ్ బక్ క్రిమి నిరోధకమైన గాయాలపై ప్రమాదకరమైన క్రిములను చేరకుండును. జామ్ బక్ పుండ్లను త్వరలో మాన్పుతుంది. దీనిలో అమూల్యమైన అనేక మొక్కల వస్తువులు కలిపివున్నవి. ఇవి వాపు నివారణశక్తి, ప్రోత్సాహకధర్మం పుట్టించేశక్తి, ఇంకా ఇతరమునుపాడుగల క్షారాలు కూడా చేరివున్నవి. ఏమనగా ఇంకా కాలిన చర్మవ్యాధుల నివారణకు, ఒపిపి అలిసిపోయిన పాదాలకు సౌఖ్యం కలిగించే వాపు నివారణ నిమిత్తం. మూలికల తైలను తీసుకు అతిశీఘ్రమైన ఉపశమనమునూ జామ్ బక్ నొక్కి పుండులకొవ్వుచేరలేదని హామీకలదు.

జామ్ బక్ పుండుల వ్యాపారులందరివద్ద లభిస్తుంది

సోలిపేంట్లు: దాదా & కో., కో., సైదాపేట్ నాయకోపేటి, మద్రాసు-3

రేడియో

ఆగస్టు 21 మంగళవారము

విజయవాడ

ఉదయము 7-15 వాద్యసంగీతం, అజంతా ఆర్కెస్ట్రా, కచేరీకారీ, బృందం ఆర్కెస్ట్రా, 7-30 మద్రాసు కథలు, 1-0 గీతమంజరి, 1-30 గానసుధ 6-30 జి. ఎల్. శతంతలు: కృతులు 7-15 పురాణకాలక్షేపము చిత్రాపూర అనంతపద్మనాభశాస్త్రి, 7-30 పరుచిలిక్ హిందూబృందము: ద్వారం. నరసింగరావు, డి. రమణమూర్తి, కె. వి. రెడ్డి, కె. కృష్ణమూర్తి, కోలంక వెంకటరాజు మృదంగం; 8-30 ఫిల్మ్‌గీతాలు; 9-15 సాహిత్యసంధి - ఘంటాట అత్మనివేదనము (శ్రీ కాళహస్తీశ్వర శతకము) కావ్యపఠనము - వావిలాల సోమయాజులు, 10-0 సమాప్తి.

మద్రాసు వి.

ఉదయము 7-15 టి. ఎస్. వీరరాఘవన్, ఎస్. వేదాంతం; 12-0 కార్మికులకు, 12-30 ఎస్. గణేశన్; 1-0 గీతమాలిక; 1-40 గానమంజరి; 2-0 సంగమ సంగీత్, 5-0 పాశ్చాత్య సంగీతం; 6-15 వ్యవసాయగోష్ఠి, శ్రీలజాంగిన జీవగడ్డ నెల్లూరుజిల్లా రూపకము, 7-15 పురాణకాలక్షేపం చిత్రాపూర అనంతపద్మనాభశాస్త్రి; 7-45 వాదస్వరం, 10-30 సమాప్తి.

విజయవాడ మార్కెట్టు

ఈ నెల

అన్ని ప్రతిపక్షాల మధ్య ఎన్నికల ఒప్పందం

బలపరుస్తామని పార్లమెంటు ప్ర. సో. పార్టీ కార్యదర్శి శ్రీగురుపాదస్వామి ప్రకటన

బొంబాయి, ఆగస్టు 18

అధికారంలో ఉన్న పార్టీకి వ్యతిరేకంగా వచ్చే ఎన్నికలలో ప్రతిపక్షాలన్నిటిమధ్య ఎట్టి ఒప్పందానైనా సరే తాను పూర్తిగా బలపర్చుతానని పార్లమెంటు ప్ర. సో. పార్టీ కార్యదర్శి శ్రీ ఎమ్. ఎస్. గురుపాదస్వామి నేడు ప్రకటించారు.

శ్రీ గురుపాదస్వామి ఇంకా ఇలా అన్నారు. "కతంలో బహుముఖ పోటీ ఉండటంవలన ప్రతిపక్షం ఓట్లు చీలిపోయి అధికారంలో ఉన్నపక్షం అధికసంఖ్యాక స్థానాలు సంపాదించగల్గింది. అందుచేత ప్రతిపక్షాలన్నీ ఇప్పుడు తమ శక్తివంతమైన కేంద్రీకరించి కాంగ్రెసుకు వ్యతిరేకంగా పర్యవసిస్తే నిర్మించడం ఉత్తమ రాజకీయ విజ్ఞత అవుతుంది. అప్పుడే ఎన్నికలు సక్రమంగాను న్యాయంగాను ఉంటాయి.

అంతేగాక ఎన్నికలు న్యాయంగాను సక్రమంగాను జరగడానికి, చిన్న పక్షాలకు కూడా తగు న్యాయం జరగడానికి వీలుగా అన్ని పార్టీలు తమ తమ అభ్యర్థుల పేర్లు, నిలబడిన వ్యక్తుల ఎత్తరా, గుర్తులు ఏవో కూడా వెల్లడించాలి."

శ్రీ గురుపాదస్వామి నేడిచ్చిన ప్రకటన ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.

బెంగాల్-బీహార్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

బీహార్ నుండి కొన్ని ప్రాంతాలను పశ్చిమ బెంగాల్‌కు బదలాయించేందుకు ప్రవేశపెట్టబడిన బెంగాల్-బీహార్ బిల్లు నేడు లోక్‌సభలో ఆమోదింపబడింది.

క్లాజువారీ చర్చ సందర్భంలో బీహార్‌లోని బెంగాలీలు మెజారిటీగా వున్న కొన్ని ప్రాంతాలను పశ్చిమ బెంగాల్‌కు కలపాలని కోరుతూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కమల్ కుమార్ బాసు ప్రవేశపెట్టిన సవరణ 122-16 వోట్లతో నిరాకరింపబడింది.

బెంగాల్, బీహార్ రాష్ట్రాలను కలిపి "పూర్వ ప్రదేశ్"గా ఏర్పాటు చేయాలని కోరుతూ శ్రీ జయపాల్ సింగ్ (జార్ఖండ్ - బీహార్) ప్రతిపాదించిన సవరణను కూడా సభవారు త్రోసిపుచ్చారు.

చర్చ సందర్భంలో కేంద్రవ్యవహారాల మంత్రి పండిత పంత్ మాట్లాడుతూ, బీహార్‌లోని కొన్ని ప్రాంతాలను పశ్చిమ బెంగాల్‌లో కలపాలన్న వాదన భాషాప్రాతిపదికపై తూనీగా నిలవజాలదన్నారు. భజలాలీ కమిషన్, అంతకుముందు తర్వాతను జరిపిన భాషా కమిషన్ కూడా ఒక ప్రాంతాన్ని మరొక భాషా రాష్ట్రానికి బదిలీ చేయాలంటే మూడికి 70 శాతానికైనా ఆ భాషవారు తన్ను స్వయం చేయాలన్నారని అయన సూచనచేస్తూను, బీహార్-బెంగాల్ పరిహారాలకు సంబంధించిన వివాదాలు రాయితీతో సమస్తగా కాలాలన్నారు. ఉభయ రాష్ట్రాలు విలీనమై ఒకే రాష్ట్రం కావాలన్న ప్రతిపాదనను పరిశీలించడం అందుకు పరిపక్వమైనప్పుడు పరిశీలించుతో తప్పుపన్నారు.

చర్చ సందర్భంలో బీహార్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ బ్రజేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ఎప్పుడికైనా బెంగాల్, బీహార్, అస్సాం, ఒరిస్సాలు కలసి ఒకే రాష్ట్రంగా ఏర్పడకలసింపకపోవచ్చు. జార్జిలింగ్ కొండలతో వైనాలో ఒక భాగంగా వున్నదన్నారు. మన రక్తకాల్లో మంగోలీ రక్తం ప్రవహిస్తున్నదన్నారు.

కేంద్రవ్యవహారాల మంత్రి చర్చకు సమాధానం చెప్పిన తరువాత బిల్లు ఆమోదించబడింది.

సుభాష్‌బోస్ మరణ విచారణ సంఘంలో అనధికార సభ్యుడుగా వున్న శ్రీ సురేశ్‌చంద్రబోసు అధికార సభ్యుల అభిప్రాయాలతో విభేదించి నివేదికకు భిన్నాభిప్రాయం ప్రకటిస్తున్నారు.

రఘురామయ్య గారికి బందరు పౌరసన్మానం

బందరు, ఆగస్టు 17

శ్రీ కొత్త రఘురామయ్యగారు వి. రా. సు. ధర్మకర్తృత్వ పదవుల సమావేశానికి పోజరై తిరిగి వచ్చిన సందర్భంలో ఆయనకు నేడు బందరు మునిసిపాలిటివారు పౌర సన్మానం చేశారు.

ఆ సన్మానోత్సవానికి విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ కొడాలి అప్పన్న గారుకూడా హాజరయారు.

మద్రాసు స్టేటు బ్యాంకు ఉద్యోగుల సభ

మద్రాసు, ఆగస్టు 18

మద్రాసు స్టేటుబ్యాంకు ఉద్యోగుల సంఘాధ్యక్షులు ఇక్కడ రెండు రోజులుగా సమావేశం జరిపి ప్రభుత్వ పంచవర్ష ప్రణాళికలలోనూ సంపాదించిన లాభాలదృష్ట్యా జాతీయ జీతపు నిర్ణయసంఘాన్ని ప్రభుత్వం నియమించాలని ఒక తీర్మానం చేశారు.

బీహారు ప్రాథమిక ఉపాధ్యాయుల జీతాల పెంపుదల

పాట్నా, ఆగస్టు 18

బీహారు ప్రభుత్వం ప్రాథమిక ఉపాధ్యాయుల జీతాలను పెంచడానికి నిర్ణయించింది. ఈ నిర్ణయం ప్రకారం 64 వేలమంది ఉపాధ్యాయులు లాభిస్తారు.

ఇంటర్మీడియట్ ట్రైనింగు అయినవారికి కానిచారికి, మెట్రిక్యులేషన్ ట్రైనింగు అయినవారికి లోగడ 40-60 శాతం 45-75 శాతం స్కేలు వుండేది. ఇప్పుడీ కొత్త నిర్ణయంప్రకారం వారికి 50-90 శాతం వుంటుంది. త్రయినింగు అయిన నాన్ మెట్రిక్యులేట్లకు లోగడ 35-45 రూపాయలిచ్చేవారు. ఇప్పుడు ఈ కొత్త నిర్ణయంప్రకారం 40-75 రూపాయలస్కేలు వుంది. ఈ నిర్ణయాన్ని అమలుజరపడంతో సం ప్రభుత్వానికి ఈఏడాది 20 లక్షల 60 వేల రూపాయలు అదనంగా ఖర్చు అవుతుంది.

అమరనాథ గుహకు యాత్ర ప్రారంభం

శ్రీనగర్, ఆగస్టు 18

నేడిక్కడనుండిఅమరనాథగుహకు యాత్ర ప్రారంభమైంది. ఈగుహ ఇక్కడికి 40 మైళ్ళ దూరంలోవుంది. దానియెత్తు 18,500 అడుగులు. నేటి ఉదయం 15000 మంది కూలీలూ 2000 గుర్రాలూ 250 పల్లకీలూ వైద్య దళాలతో 5 వేల మంది యాత్రికులు ఇక్కడనుండి బయలుదేరారు.

అమరనాథ గుహాశాస్త్రాలుగా హిందువులకు పవిత్ర యాత్రాకేంద్రం గావుంది.

మైసూర్ ముఖ్యమంత్రి పదవీస్వీకరణ

బెంగుళూరు, ఆగస్టు 19

మైసూరు లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా ఆగస్టు 16 న ఎన్నికోబడిన శ్రీ కడిదల్ మంజప్ప నేడు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈయన కళ మంత్రివర్గంలో రెవెన్యూమంత్రి

తూర్పు పాకిస్తాన్ అసెంబ్లీ రద్దుకై సమాలోచనలు

కరాచీ, ఆగస్టు 19

తూర్పు పాకిస్తాన్ శాసనసభను రద్దుచేయడం గురించి పాకిస్తాన్ అధ్యక్షుడు ఇస్కందర్ మీర్జా ఉన్నతాధికారవర్గాలతో చర్చించారు.

ఈ విషయమై ఇంకా అంతిమ నిర్ణయం తీసుకోలేదనీ, రేపుకూడా చర్చించగలరని వూహిస్తున్నారు.

ఈ సమావేశానికి అధ్యక్షుడు మీర్జా, ప్రధాని సుహ్రావర్దీ, తూర్పు పశ్చిమ పాకిస్తాన్‌ల గవర్నర్లు ఫజ్లుల్ హక్, గుర్మానీలు, తూర్పు పశ్చిమ పాకిస్తాన్ ముఖ్యమంత్రులు అబూ హుసేన్ సర్కార్, డాక్టర్ ఖాన్ సాహెబ్‌లు హాజరయారు.

తూర్పు పాకిస్తాన్ శాసనసభ బడ్జెట్ సమావేశం కొద్ది గంటలలో ప్రారంభం అవుతుండగా గత సోమవారంనాడు గవర్నర్ ఫజ్లుల్ హక్ ఆ సమావేశాన్ని వాయిదావేస్తూ ప్రకటన చేశారు.

కాన్యాంగచట్టం ప్రకారం మొదలు తలలోపున తూర్పుపాకిస్తాన్ శాసనసభ బడ్జెటును ఆమోదించాలి. ప్రస్తుత పరిస్థితులలో ఈ నెలాఖరు లోపున శాసనసభను మరలసమావేశపరచాలి. తేదీ అధ్యక్షుని పాలనను ప్రకటించి రాష్ట్ర బడ్జెటును ఆమోదించాలి.

బడ్జెటుసమావేశంలో అధికారంలో వున్న యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కూలిపోతుందనే భయంతో ఆ పార్టీ నాయకులే అయిన గవర్నర్ ఫజ్లుల్ హక్ శాసనసభ సమావేశాన్ని వాయిదావేశారనిప్రతిపక్షాలఆరోపణ.

పశ్చిమ పాకిస్తాన్‌లో కూడా రాజకీయ తీవ్రతలకం కలిగించింది. అనుకూల పాకిస్తాన్ కేంద్ర ప్రభుత్వంలోనే మార్పులు తప్పవనే వూహాలు కూడా వున్నాయి.

తూర్పుబెంగాల్లో వివిధ పార్టీల సమన్వయ సమితి

ఢాకా, ఆగస్టు 17

తూర్పు బెంగాల్లోని వివిధపార్టీలు, గ్రూపుల ప్రతినిధులతో ఒక సమన్వయ సమితిని ఏర్పరిచారు. అవామీ లీగు, జాయతకు జుహోబర్డీ దీనికి అధ్యక్షులు.

తూర్పు బెంగాల్ అసెంబ్లీని గవర్నరు నిరంతరంగా వాయిదా వేయడంవల్ల ఏర్పడిన పరిస్థితులు నేడు కోర్కెజానికి ఇది అవసరమయిందన్నారు. రాజ్యాంగ హక్కులు రక్షణ కొరకు ఇది ఏర్పడిందన్నారు.

అస్పృశ్యతా నిషేధ చట్టం అమలు

లోక్‌సభలో శ్రీ బి.ఎన్. దాతార్ సమాధానం

న్యూఢిల్లీ, ఆగస్టు 17

అస్పృశ్యతా నిషేధ చట్టాన్ని ఖచ్చితంగా అమలు జరపడానికై తొమ్మిది రాష్ట్రాలలో కమిటీలను ఏర్పాటుచేసారని లోక్‌సభలో నేడు శ్రీ బి. ఎన్. దాతార్ సమాధానం ఇచ్చారు. చట్టాన్ని ధిక్కరించడంకూడా శిక్షణలకు ఏర్పరచవలసిందిగా రాష్ట్రాలకు ఆదేశించామనికూడా ఆయన అన్నారు. అస్పృశ్యతా నిషేధచట్టం ప్రకారం ఇంగ్లీషు హిందీలలో రెండు లక్షల పరకూ అధికారులకు పంచామనికూడా ఆయన చెప్పారు.

హరిజన విద్యార్థులు-సంక్షిప్త లేఖనం

కేంద్రప్రభుత్వంచే 7½ లక్షలు మంజూరు

కర్నూలు, ఆగస్టు 18

హాస్టలుండి చేర్చుకొనే నిమిత్తం హరిజన విద్యార్థులకు ఉచిత పరీక్షా లిఖించుటకుగాను కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రభుత్వానికి 7½ లక్షలు మంజూరు చేసినట్లు శాస్త్రి పాంథిక పరీక్షకులాళ్ళ డైరెక్టరు నేడు ఇక్కడ వెల్లడించారు. ప్రజారోగ్య ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంలో ఈ విషయాన్ని తెలిపారు.

సింగపూర్ మాజీ ముఖ్యమంత్రి డేవిడ్ మార్షల్ రైలు పర్యటనకై పెకింగ్ చేరారు.

సూయజ్ సమస్యపై రెండో బాండుంగ్ సభ

తప్పక జరపాలని ఈజిప్ట్, ఇండొనేషియా, బర్మా, లంక దేశాలు భావిస్తున్నట్లు వార్త

న్యూఢిల్లీ, ఆగస్టు 18

సూయజ్ సమస్యనుగురించి చర్చించేందుకు ఆసియా, ఆఫ్రికా దేశాల సమావేశాన్ని ఏర్పాటుచేయాలని ఈజిప్ట్, ఇండొనేషియా, బర్మా, సింహళదేశాలు గట్టిగా అభిప్రాయపడుతున్నట్లు నేడిక్కడ విశ్వసనీయవర్గాలద్వారా తెలియవస్తోంది.

కలహ విధానాన్ని వ్యతిరేకిస్తూ బాండుంగ్ మహాసభలో ఆమోదించబడిన తీర్మానాలకు విరుద్ధంగా కొన్ని ఆసియా, ఆఫ్రికా దేశాలు సూయజ్ కాలువ విషయంలో పశ్చిమ రాజ్యాలు కొమ్ము కాస్తున్నందువల్ల రెండో బాండుంగ్ మహాసభను జరపడం అత్యవసరమని పైన పేర్కొన్న కాలువను దేశాలు అభిప్రాయపడుతున్నాయని తెలుస్తోంది.

బాండుంగ్ మహాసభలో కలహ విధానానికి వ్యతిరేకంగా ప్రతిపాదించబడిన తీర్మానాలను ఎలాగైనాసరే నీరుగార్చాలని కాకా కంటాలు పడినదేశాలే, యిప్పుడు పశ్చిమ రాజ్యాల తరపున చేయగున్నాయన్న విషయం గమనార్హమని ఢిల్లీలోని రాజకీయ వర్గాలవారు అంటున్నారు.

రెండో బాండుంగ్ మహాసభను జరపాలన్న ప్రతిపాదనకు సవరణలు కూడా సుముఖంగా వున్నదన్న విషయం పాఠకులకు విదితమే.

అయితే భారత ప్రభుత్వం ఈ విషయంలో యింకా ఎట్టి నిశ్చితాభిప్రాయానికి రాలేదనీ, ఈ ప్రతిపాదన గురించి ప్రస్తుతం ఆలోచిస్తున్నదనీ తెలుస్తోంది.

ఈజిప్ట్‌యోచన

కైరో, ఆగస్టు 18

సూయజ్ కాలువ జాతీయీకరణ సమస్యను గురించి చర్చించేందుకు ఆసియా, ఆఫ్రికా దేశాల మహాసభను జరపటం మంచిదని ఈజిప్ట్ ప్రభుత్వం తలపోస్తున్నట్లు నేడిక్కడ తెలియవస్తోంది.

బాండుంగ్ రాజ్యాల మహాసభను తిరిగి జరపాలని తాను కోరుతున్నట్లు ఇండొనేషియా అధ్యక్షుడు డాక్టర్ సోకార్నో కూడా ప్రకటించటం ఈజిప్టుకు మరింత బోత్సాహకారణమైందని ఇక్కడ భావిస్తున్నారు.

మొత్తం ఆసియాదేశాలు ఈ ప్రతిపాదనకు సుముఖంగా వున్నట్లు తెలుస్తోంది.

ఈవిషయమై కైరోలోని వివిధ ఆసియా, ఆఫ్రికాదేశాల రాయబారులతో ఈజిప్ట్ ప్రభుత్వం ప్రస్తుతం సమాలోచనలు సాగిస్తున్నది.

సమస్యను ఐ.రా.స. కు దఖలు పరచాలంట

హ్యూగెయిట్ స్కెల్ సూచన

హోలీలాక్, ఆగస్టు 18

సూయజ్ సమస్యపై ప్రస్తుతం జరుగుతున్న లండను సమావేశం ఫలప్రదమయినా కాకపోయినా, యీ సమస్యను ఐ. రా. సు. కు దఖలు పరచాలని బ్రిటిష్ లేబరుపార్టీ నాయకుడు హ్యూగెయిట్ స్కెల్ పార్టీలండులోని హోలీలాక్‌లో ప్రసంగిస్తూ అన్నారు.

"సూయజ్ కాలువపై ఈజిప్టుకు అంగీకారం కాగల అంతర్జాతీయ అధిపత్యాన్ని సాధించడంలో లండను సమావేశం జయప్రదం కాకపోతే అరిచుకుపోతాము. అట్లైనా దానిని అమోదించేందుకు ఐ. రా. సు. ప్రత్యేక మహాసభ జరపాలి.

"దురదృష్టవశాత్తూ లండన్ సమావేశం విఫలమయితే, ఈ సమస్యను తప్పకుండా ఐ. రా. స. ఎదుట పెట్టాలి" అని ఆయన అన్నారు.

లేబరుపార్టీ స్థాపకుడు అయిన కామ్రేడ్ కీర్ హార్డీ శతజయంతి ఉత్సవ సందర్భంలో ఆయన ఈ ప్రసంగం చేశారు.

సూయజ్ కాలువపై అంతర్జాతీయ అధిపత్యాన్ని బ్రిటన్, ఫ్రాన్సులు సైనిక బలప్రయోగంద్వారా అమలు జరుపగలవనే బ్రమలో వున్నారు. కాకపోతే సమస్యను గిలి పోతున్నాయనీ, ఇది చాలా మంచి విషయమనీ ఆయన అన్నారు.

కాబోయే ప్రధాని మాక్‌మిలన్ ప్రసంగిస్తూ, ఆయన దురాక్రమణధోరణిలో, అరబ్బు పాలస్తీనాన్నిగురించి మాట్లాడుతున్నారనీ, ఇజ్రాయిల్‌ని కాకపోతే బహిష్కరించడం జరుగుతుందనీ హ్యూగెయిట్ స్కెల్ ఆరోపించారు. కాబోయే ప్రధాని తన ప్రజల్ని కాగుచేయదలచుకొంటే, ఇజ్రాయిల్‌తో శాంతి నెలకొల్పుకోవాలనీ, ఐ. రా. సు. కు విధేయత కనబరచాలనీ, అందుకుతోలి నిదర్శనంగా ఇజ్రాయిల్ కాలువను సూయజ్ కాలువగుండా పోనివ్వాలనీ అన్నారు.

సైనిక సమాచార ప్రకటనపై ఈజిప్ట్ నిషేధం

కైరో, ఆగస్టు 17

నేటి యుద్ధవ్యవహారాలమంత్రి అనుమతిని ముందుగా పొందనిదే ఈజిప్ట్ సేనలను గురించిన సమాచారాన్ని ప్రచురించకూడదని ఈజిప్ట్ ప్రభుత్వం నేడు నిషేధపు టుత్తరువును అమలు జరపింది.

సూయజ్ కాలువ సమస్య ఏర్పడిన నాటి మొదలు ఈజిప్ట్ పత్రికలు సేనలను గురించిన సమాచారాన్ని స్వేచ్ఛగా ప్రకటిస్తూ వచ్చాయి.

ఈజిప్ట్ యుద్ధశాఖామంత్రి, సర్వసైన్యాధిపతి అయిన మేజర్ జనరల్ అబ్దుల్ హకీమ్ అమర్ ఈనాటి సూయజ్ కాలువ ప్రాంతంలోని సైనిక, నౌకా, విమాన స్థావరాలను తనిఖీ చేశారు. అక్కడ సైన్యాధికారుల సభలో మాట్లాడుతూ, "మన సాంకేతిక బలహీనతలు కూడా, ఎటువంటి తీవ్ర పరిస్థితులు సంభవించినా వాటిని ఎదుర్కొడానికి సిద్ధంగా ఉన్నాము"ని ఆయన అన్నారు.

సూయజ్ కాలువ అభివృద్ధి

ప్రపంచ బ్యాంకు సహకారానికి షరతులు

వాషింగ్టన్, ఆగస్టు 18

"కొన్ని పాంకేతిక చిక్కులు"తీరినట్లయితే, సూయజ్ కాలువను అధునాతనం చేయడంలో ఈజిప్ట్‌కు తోడ్పడేందుకు ప్రపంచ బ్యాంకు సిద్ధమే అని బ్యాంకు అధికారి ఒకరు తెలిపారు.

అయితే అది ప్రస్తుత సూయజ్ సమస్య పరిష్కారంపై ఆధారపడి ఉంటుందన్నారు.

ఆ పరిష్కారం ఎలాంటిది అనే దానితో బ్యాంకుకు నిమిత్తంలేదటగాని, భవిష్యత్తులో కాలువపై అధికారాన్ని నిర్వహించే సంస్థ ఆర్థికస్తోమతే బ్యాంకుకు ప్రధానమట.

తాను మదుపుపెట్టే డబ్బు తిరిగి తనకు చెల్లుబడి అవుతుందనే హామీ, కాలువపై అధిపత్యం వహించే ప్రభుత్వముగాని ప్రభుత్వాలుగాని తన అప్పుకి హామీ ఉండడమూ, ఈ అప్పు విషయంలో ఇతర సంస్థలు కూడా పాల్గొనడమూ - ఇవి తక్షణ మరణులట.

భారత విమాన కంపెనీ కరాచీ శాఖలో సమ్మెనోటీసు

కరాచీ, ఆగస్టు 18

'ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్' కరాచీశాఖలోని 120 మంది పాకిస్తానీ వుద్యోగులు అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చారు. 14రోజుల్లో తమ జీతాలు పెంచకపోతే ఈ సమ్మె ప్రారంభిస్తామన్నారు.

లండన్ సమావేశం

(1 వ పేజీ తరువాయి)

ఈజిప్ట్ ప్రభుత్వం చేసిన ఆరోపణ నిజం కాదని లాయిడ్ అన్నారు. "అయితే కాలువలోపలి చేస్తూ ఉండిన బ్రిటిష్, ఫ్రెంచి, తదితర ఉద్యోగులంతా కెనాల్ కంపెనికి విధేయతను ప్రకటించుకున్నారు. కాబట్టి కొత్త అధికారులకంటే పనిచేయడానికి నిరాకరించారన్నారు. ఈ ఉద్యోగులకూ, సాంకేతిక నిపుణులకూ కొత్త అధికారులపట్ల విశ్వాసంలేదనీ, అందువల్ల కాలువ పనిజరుగుతుందనీ కానీలో కాలువ వ్యవహారాలే జాప్యమయిపోగలదనీ లాయిడ్ తన ప్రసంగంలో చెప్పకపోయారు.

ప్రస్తుతం పాగిస్తున్న సైనిక సమ్మాలను ఒకవైపు సమర్థించుకుంటూనే మరోవైపు బ్రిటిష్ శాంతియుత పరిష్కారాన్నే కాంక్షిస్తున్నదన్నారు.

ఇంకా యిలా అన్నారు

"కాలువను గురించి అట్టే చెప్పకలసిన లేదు. కాని, కాజల్ అనుసరించిన పద్ధతులకు - కెనాల్ కంపెనీ ఆస్తులను సైనిక బలంతో ఆక్రమించుకోవడమూ, అధ్యక్షుడు నాసరుని పెడిరించి కెనాల్ ఉద్యోగులచేత పని చేయించుకోవడమూ - ఇవన్నీ ఒకలాంటి మానసిక ప్రవృత్తిని ప్రతిబింబిస్తున్నాయి. అటువంటివారితో ఎప్పుడేమిజరుగుతుందో చెప్పలేము. 1952 లో కైరోలో జరిగిన ఘటనలను ఇంకా మరచిపోలేదు. (అప్పుడు కైరోలో బ్రిటిషు సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ప్రదర్శనలు జరిగాయి)"

వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొనే బ్రిటన్ సైనిక సన్నాహాలను గావిస్తున్నదనీ, అది సంచిదలేనుకొంటున్నామనీ అన్నారు.

"బ్రిటిషు జాతికి కోపంరాకేరాదు కాని, కత్తుచర్యలవల్ల జాతీయప్రయోజనాలకు, అపాయం కలుగుతున్నదనేది స్పష్టమయిందంటే ఇక ఏమి యిబ్బందులకో పట్టకపట్టా తడలము" అని అన్నారు.

సూయజ్ కాలువ విషయంలో పశ్చిమరాజ్యాలు కోరుకున్నవి ఇవి అని లాయిడ్ తన ప్రసంగంలో వివరించారు.

కాలువపై అంతర్జాతీయ అధిపత్యాన్ని తిరిగి నెలకొల్పాలి.

కాలువను అంతర్జాతీయం చేయడంలో అనుసరించవలసిన సూత్రాలకు ఈ సమావేశం ప్రతినిధులందరూ ఆమోదాన్ని తెలపాలి.

ఈ సూత్రాలను ఈజిప్ట్ ప్రభుత్వానికి ఎరుకపరచాలి.

సోవియట్ సూచించినట్లు 46 దేశాలతో మరొక సమావేశం జరక్కుండా చూడాలి.

నేటి సమావేశం గ్రీనిచ్ కాలమాన ప్రకారం సాయంకాలం 4 గంటలకు ముగిసింది. తిరిగి పోవడం వారంనాడు సూయజ్ సమావేశం జరుగుతుంది.

తొలి వార్తలు

లండన్, ఆగస్టు 18

భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేటిఉదయం మర్డి విన్ కమాండర్ అలీ సాబ్రితో చర్చించారు. అధ్యక్షుడు నాజర్ ముఖ్య రాజకీయ సలహాదారులైన అలీ సాబ్రితో శ్రీకృష్ణమీనన్ నిన్న మరాడు గంటలకు పైగా సమాలోచనలు జరిపిన విషయం పాఠకులకు విదితమే.

అమెరికా విదేశాంగమంత్రి డల్లస్ నేడురష్యారాయబార కార్యాలయానికి వెళ్ళి విదేశాంగమంత్రి షెపిలోవ్‌తో 85 నిముషాలపాటు చర్చించారు. డల్లస్ కోర్కెప్రకారం ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది.

సోవియట్ రాయబార కార్యాలయంనుంచి డల్లస్ సరాసరి బ్రిటిషు విదేశాంగ కార్యాలయానికి వెళ్ళి, అక్కడ బ్రిటిషు, ఫ్రెంచి విదేశాంగ మంత్రులతో మంతనాలుజరిపారు.

బ్రిటిషు, ఫ్రెంచి, అమెరికా విదేశాంగమంత్రులు ముగ్గురూ నేటి సమావేశంలో తమ ఎత్తుగడలకు తుది స్వరూపం తీర్చిదిద్దారని తెలుస్తోంది.

సూయజ్ సమావేశాన్ని సాధ్యమైనంత త్వరలో ముగించాలని పశ్చిమ రాజ్యాలవారు అరాటపడుతున్నారు. అయితే వారు కోరుకున్నట్లు ఈ సమావేశం అంత తొందరగా ముగుస్తుందన్న ఆశ కన్పించటం లేదు.

మూడు పశ్చిమ రాజ్యాల విదేశాంగమంత్రుల సమావేశం ముగిసిన తర్వాత, బ్రిటిష్ విదేశాంగ మంత్రి స్వీకోలాయిడ్ సరాసరి సోవియట్ రాయబార కార్యాలయానికి వెళ్ళి, అక్కడ షెపిలోవ్‌తో కలిసి విందారగించబోతున్నారు.

నేటి సమావేశంలో సూయజ్ సమస్యపై ఆస్ట్రేలియా, ఇథియోపియా, సీంహళం, హోలాండ్, పాకిస్తాన్ ప్రతినిధులు తమతమ అభిప్రాయాలను వ్యక్తంచేస్తారని భావించబడుతోంది.

భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ కృష్ణమీనన్ తన అభిప్రాయాన్ని సోమవారం జరిగే సమావేశంలో గాని వెల్లడి చేయరట.

సూయజ్ కాలువను అంతర్జాతీయం చేయాలన్న పశ్చిమ రాజ్యాల ప్రతిపాదన లండన్ సమావేశంలో ఆమోదించబడితే, సూయజ్ వివాదాన్ని ఈజిప్ట్ బలప్రయోగంతో తీసుకు పోతుందని అరబ్ దౌత్యవర్గాలద్వారా తెలుస్తోంది.

అమెరికా విదేశాంగమంత్రి డల్లస్ నిన్నటి సమావేశంలో మాట్లాడుతూ సూయజ్ కాలువ జాతీయీకరణ నిరాక్షేపణీయమైనదని పేర్కొన్నారు.

సోవియట్ విదేశాంగ మంత్రి షెపిలోవ్‌తో చర్చించి, అనంతరం కచ్చితమైన పద్ధతులలో ముగిసిపోవ్వట్టు కన్పించాయి "ఏమిటా గాలి మరిందా?" అని ఒక పత్రికా విలేఖరి ప్రశ్నించగా, డల్లస్ విరగబడి నవ్వుతూ కారెక్కి వెళ్ళిపోయారు.

స్పెయిన్ వైఖరి

పశ్చిమరాజ్యాల పథకాన్నిగానీ, సోవియట్ ప్రతిపాదనలనుగానీ తాము బలపర్చబోమని స్పెయిన్ ప్రతినిధి వర్గాలవారు అంటున్నారు. తాము రాజీ ప్రతిపాదనలను సూచిస్తామని కూడా వారు చెప్పుతున్నారు.

స్పానిష్ విదేశాంగ మంత్రి నిన్నటి సమావేశంలో మాట్లాడుతూ సూయజ్ కాలువ జాతీయీకరణ నిరాక్షేపణీయమైనదని పేర్కొన్నారు.

మీరు ఒక సీసాను ఇంటికి గొని పోవుటకిది యుక్తసమయం

అలెంబిక్ కెమికల్ వర్క్స్ కంపెనీ లిమిటెడ్ బరోడా — 3. మీకు అలెంబిక్‌యందు నూతన విశ్వాస మందు వచ్చును Alembic.

కామినియా హెయిర్ ఆయిల్

"శిరోజములను వత్తుగా పెంచును, మృదువైన సువాసన కలది"

అని చెప్పుచున్నది భరతనాట్య శిఖామణి

వైజయంతిమాల

కామినియా హెయిర్ శిరోజములను వత్తుగా పెంచి, చుండు నగైరా వ్యాధుల నిర్మూలించి శిరోజములకు కాంతి నిచ్చును.

ఆంధ్ర స్టేటుకు సోర్ ఏజెంట్లు

విజయ ఏజన్సీస్, పోస్టుబాక్సు నెం 109, విజయవాడ-1

భారత్ క్రాస్‌వర్డ్సు

201 వ వారం అక్షుడికేషన్ రిజల్టు 21211221121211

అక్షుడికేషన్ కమిటి - (1) శ్రీ యస్ వి. సత్యేంద్రరావు, రావు అండ్ సన్స్ ప్రొడ్యూసర్సు, (2) శ్రీ కె రాబర్టు, బి. ఎ., టూటికొరిన్, (3) శ్రీ కె పరంబన్, ఆర్వీయస్, (4) శ్రీ కె కిశోరాయాగారు, తుర్పంటి మంగళూరు, (5) శ్రీ కె పార్థసారథి, బి. ఎ, జర్నలిస్టు, మద్రాసు-7.

199 వ వారప్రైజుడివిడెండ్లు - 1 కి 21 మందికి రు 28-2-0 చొ., 2 కి 283 మందికి రు. 2-6-0 చొ., 3 కి 2432 మందికి రు, 0-12-0 చొ., 4 కి 6644 మందికి రు 0-8-0 చొ.

మా తరువాత బంపర్

రు. 1,21,000 (1 లక్ష 21 వేలు)

బహుమతి ముగింపు 28 8-56 మద్రాసు ముగింపు 25-8 56

స్పెషల్ ప్రైజులు ప్రతి 2 వ బహుమతి దాటుకు బోనస్ రు 25/- ప్రతి 3 వ బహుమతిదారునకు స్పెషల్ బోనసు. ఎక్కువ ఎంట్రీలకు ఒక హెచ్చుప్రైజులు ఈ పదకళాకళమును జారవిడుకుకండి! నేడే ప్రయత్నించండి!

భారత్ క్రాస్‌వర్డ్సు (ప్రైవేట్) లిమిటెడ్, మద్రాసు - 2

ప్రకాశకులు, ముద్రాపకులు, ప్రచురణకర్త — శాస్త్రిగడ్డ రాజగోపాలరావు — ముద్రణ స్వతంత్ర ఆఫ్ సెట్ ప్రింటర్సు, లేనిన్ హాంపేట, విజయవాడ. సంపాదకవర్గం — పొట్టూరి హనుమంతరావు, (అధ్యక్షులు) కంఠంపాటి సత్యనారాయణ, శాస్త్రిగడ్డ రాజగోపాలరావు.